WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 69
గురువారం
14.11. 2024



## కాళోజీకి రేవంత్ నివాళి

హైదరాబాద్, నవంబర్ 13 : కాళోజీ నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీని స్మరించుకున్నారు. అసెంబ్లీలో కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



# బీఆర్ఎస్‌ను వదిలేది లేదు

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కేసీఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా హెచ్చరించిన భట్టి, కోమటిరెడ్డి, పొంగులేటి

హైదరాబాద్, నవంబర్ 13 : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. మిగతా 2 లో

“ వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు.




2 లో..

## పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

## పైరవీల్లేకుండా ఇందిరమ్మ ఇండ్లు



- మొదటి విడతలో నాలుగైదు లక్షల గృహాలు
- దేశానికి మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం
- డిసెంబర్ నాటికి మిగతా వారికి రుణమాఫీ
- గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్
- ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ

02



03

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

- ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశాలు

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్బంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ



3 లో..



## సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

- రేవంత్ భరతం పట్టడం ఖాయం
- వారి అల్లుళ్ల కోసం ఫార్మా విలేజ్‌లు
- ఫార్ములా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు
- రేవంత్‌పై కేటీఆర్ నిప్పులు

03

## కేటీఆర్ ఆదేశాలతో లగచర్ల కుట్ర

- నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

03

# ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 13 : బుల్డోజర్ల న్యాయంపై సుప్రీం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, మిగతా 2 లో





## కోచింగ్ సెంటర్ల అతిప్రచారానికి అడ్డుకట్ట

- ఫలితాల ప్రకటనలకు చెక్
- ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు కుదరదు
- తాజాగా మార్గదర్శకాలు జారీ

## రాజకీయం కోసం దాడులు సరికాదు

- మమ్ములను బలిపశువులు చేయకండి
- ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం

03



## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ధాన్యం దళారులపాలు

- వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం
- బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

03

2
గురువారం
14.11.2024
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# బుల్డోజర్ న్యాయం చెల్లదు

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది.

# బీఆర్ఎస్‌ను వదిలేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టారని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభ లు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్ మోడల్‌గా కొత్త ఆర్‌వోఆర్ చట్టం తీసుకు వస్తామన్నారు. రూ.2 లక్షలకుపైగా రుణ మాఫీ డిసెంబర్ 9 లోపు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కోచింగ్ సెంటర్ల అతిప్రచారానికి అడ్డుకట్ట

- వందకువందశాతం ఫలితాల ప్రకటనలకు చెక్
- ఎవరివో ఫోటోలు పెట్టి తమ ర్యాంకర్లు అంటే కుదరదు
- ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు ఇస్తే అంతే సంగతులు
- తాజాగా మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ,నవంబర్13 :** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకుంటా కేంద్రం ఆంక్షలు విధించింది. గతంలో ర్యాంకులు సాధించిన వారి ఫోటోలను కూడా పెట్టి ప్రకటనలు ఇవ్వరాదని హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. కోచింగ్ సెంటర్ల అతి ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'మా కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటే వందశాతం జాబ్ సెక్యూరిటీ ఇస్తాం.. నూటికి నూరు శాతం జాబ్ గ్యారంటీ' ఇలాంటి ప్రకటనలు ఇకపై కనిపించకూడదని కోచింగ్ సెంటర్లను కేంద్రం హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత, అవాస్తవ ప్రకటనలతో కోచింగ్ సెంటర్లు అభ్యర్థులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కోచింగ్ సెంటర్లకు కేంద్రం బుధవారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 'తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం గమనించినట్లు కేంద్రం వెల్లడించంది. ఇలా విద్యార్థులను తప్పుదోవ పట్టించే విషాయలను అంగీకరించబోమని అన్నారు. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించామని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదన్నారు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదని తెలపింది. కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలని పేర్కొంది. అయితే చాలా మంది యూపీఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్ చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియ జేయాలని సూచించింది. ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజేయాలన్నారు. చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాల్సి ఉంటుంది.

# పైరవీల్లేకుండా ఇందిరమ్మ ఇండ్లు



**హైదరాబాద్, నవంబర్ 13 :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇస్తామని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న పథకాలకు ఎలాంటి పైరవీలు అవసరం లేదు అని చెప్పుకొచ్చారు. ఎలాంటి పైరవీలు అక్కర్లేకుండానే పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రానికి దేశానికి రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త చట్టంపై అసెంబ్లీలో వివరాలు వెల్లడిస్తామని.. ప్రతిపక్ష నేతల సలహాలు కూడా కొత్త చట్టంలో తీసుకుంటామని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎలాంటి తొండి ఆట ఆడేది లేదని చెప్పుకొచ్చారు. డిసెంబర్ నాటికి రైతు రుణమాఫీ చేసితీరుతామని.. అలాగే చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుంది అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న పథకాలకు ఎలాంటి పైరవీలు అవసరం లేదు అని మంత్రి చెప్పుకొచ్చారు. ఎలాంటి పైరవీలు అక్కర్లేకుండానే పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గాంధీ భవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ధరణిని అడ్డం పెట్టుకుని పాలకులు అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధరణి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, అనేక ప్రభుత్వ స్థలాలను గత పాలకులు ఆక్రమించుకున్నారని... వాటన్నింటిని తిరిగి రికవరీ చేసి పేదలకు అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ధరణి అక్రమాలపై స్పెషల్ ఫోకస్ పెట్టామని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

### ఉద్యోగాలు భర్తీ చేస్తాం

ఉద్యోగాల భర్తీ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో 50వేలకు పైగా పోస్టులు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే గ్రూప్-1,గ్రూప్-4 రాతపరీక్షలు పూర్తి చేశామని వెల్లడించారు. త్వరలోనే గ్రూప్-4ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఈ నెలలో అందజేయబోతున్నట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి దేశానికి రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త చట్టంపై అసెంబ్లీలో వివరాలు వెల్లడిస్తామని...ప్రతిపక్ష నేతల సలహాలు కూడా కొత్త చట్టంలో తీసుకుంటామని రాష్ట్ర గృహ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

### త్వరలోనే రైతు భరోసా

రైతు రుణమాఫీ హామీకి కట్టుబడి కేవలం 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇంకా 13 వేల కోట్లు రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉందని... ఈ డిసెంబర్‌లోపే అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసి తీరుతామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎలాంటి తొండి ఆట ఆడేది లేదని చెప్పుకొచ్చారు. మరోవైపు త్వరలోనే రైతు భరోసా కార్యక్రమం చేపట్టబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నది వాస్తవం అని అయినప్పటికీ హామీలు అమలు చేసి తీరుతామని అందులో ఎలాంటి సందేహం లేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ప్రతిపక్షం ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా తాము పట్టించుకోమని...తమ లక్ష్యం ప్రజా సంక్షేమమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### సన్న ధాన్యంకు రూ.500 బోనస్

రాష్ట్రంలో ధాన్యం సేకరణ విషయంలో మరింత స్పీడు పెంచబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ఇన్‌చార్జి మంత్రులతో బుధవారం మాట్లాడారని చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం సేకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రతిపక్షాలు ధర్నాలు, నిరాహార దీక్షలు చేయాల్సిన అవసరం లేదని.. ఎక్కడైనా చిన్న చిన్న ఘటనలు జరిగితే వాటిని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. మరోవైపు సన్న ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండగా రైతులను జైల్లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షంలోకి రాగానే పచ్చ కండువాలతో రైతుల వద్దకు వస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఎద్దేవా చేశారు.

### పింక్ కలర్ ముసుగుతో కొందరు దాడులు

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై దాడిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖండించారు.ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని అన్నారు. ఈ దాడి వెనుక ఉన్నవారిని గుర్తించి అతి త్వరలోనే దోషులను మీడియా ముందు పెడుతామని వెల్లడించారు. రైతుల ముసుగులో పింక్ కలర్ ముసుగు వేసుకొని కొందరు దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. పింక్ కలర్ ముసుగులో వ్యక్తుల కుట్రవల్లే దాడులు జరిగాయని.. రైతుల అనే ముసుగు వెనక ఎవరు ఉన్నారో త్వరలోనే వారి గుట్టు రట్టుచేస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 13 :** భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

# ఇంత దారుణమైన దాడులు చూడలేదు

**గాయపడ్డ అధికారులను పరామర్శించిన మంత్రులు**



**హైదరాబాద్,నవంబర్13:** వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిపై మంత్రి దామోదర్ రాజనర్సింహా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్రలో అధికారులపై ఇంత దారుణమైన దాడులు ఎన్నడూ జరగలేదని.. ఇది కుట్రతో జరిగిన దాడి అని సీరియస్ అయ్యారు. అధికారులపై దాడి తెలంగాణ సంస్కృతి కాదని అన్నారు. లగచర్ల గ్రామస్తుల దాడిలో గాయపడ్డ కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డిని ఎల్బీ నగర్ ఆర్కేఆర్ ఎన్ క్లేవ్‌లోని శ్రీహర్ష నిలయంలో మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో ఇంత దారుణమైన దాడులు ఎన్నడూ జరగలేదని అన్నారు. అధికారులపై దాడి విధానాన్ని బీఆర్ఎస్, ఆ పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఏనాడు అధికారులపై ఇలాంటి కుట్రలు కానీ.. దాడులు కానీ చేయలేదని గుర్తు చేశారు. దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తోన్న బీఆర్ఎస్ నేతలపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్?లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు నిజంగానే అన్యాయం జరిగే అవకాశం ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్ళాలని.. అంతేకానీ ఇలా అధికారులపై దాడులకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు.

# అభివృద్ధికి మోకాలడ్డు

**లగచర్లలో దాడి వెనక కుట్ర**

**సిఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి**

**వికారాబాద్, నవంబర్ 13 :** లగచర్ల ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కొండగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. 50 సంవత్సరాలుగా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు అడ్డుపడుతున్నారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై మె?న్న జరిగిన దాడిలో ఎంత మంది ఉన్నారో వారందరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డి అమాయక యవతను మద్యానికి బానిసలుగా చేశారని, వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రైతులను ఒప్పించి, మెప్పించి, వాళ్ల అంగీకారంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని తిరుపతి రెడ్డి తేల్చి చెప్పారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన



**హైదరాబాద్, నవంబర్ 13 (ఆర్ఎన్):** సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్టులు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు. అయితే సీఎం సొంత అల్లుడు సత్యనారాయణ రెడ్డి మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీ విస్తరణ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్ళని రేవంత్.. మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాత్రం వెళ్తారన్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## కేటీఆర్ ఆదేశాలతో కుట్ర

**హైదరాబాద్:** వికారాబాద్ లగచర్ల కేసులో నరేందర్ రెడ్డి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే.. నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు పేర్కొన్నారు. కేటీఆర్ ఆదేశాలతోనే కుట్రకు ప్లాన్ చేసినట్లు నరేందర్ రెడ్డి నేరం అంగీకరించాడని రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే కుట్రలో భాగంగా బీఆర్ఎస్ ముఖ్య నేతల ఆదేశాలతోనే లగచర్లలో అధికారులపై దాడి జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. లగచర్ల దాడి కేసులో ప్రధాన నిందితుడు సురేష్‌కు తరుచూ ఫోన్ చేసినట్లు విచారణలో పట్నం నరేందర్ రెడ్డి ఒప్పుకున్నాడని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని.. కొందరికి డబ్బులు ఇచ్చి అధికారులపై దాడికి ఉసిగొల్పారని పోలీసులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టించడానికి నిందితుల దృష్టిని మళ్లించాడు. భూసేకరణ సమయంలో సర్వే లేదా పబ్లిక్ హియరింగ్ నిర్వహించే సమయంలో అధికారులపై దాడులు చేయాలని.. లేకపోతే మీ భూములు మీకు దక్కవని భోగమోని సురేష్ ద్వారా రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడికి ఉసిగొల్పారని పేర్కొన్నారు. ఆందోళనలు చేసిన వారికి అన్ని రకాల మద్దతు ఉంటుందని.. తమ పార్టీ ప్రముఖ నేత మిమ్మల్ని ఆదుకుంటారని రైతులకు, నిందితుడు సురేష్‌కు పట్నం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చాడని పోలీసులు వెల్లడించారు. కాగా, రాష్ట్రంలో సంచలం సృష్టిస్తోన్న లగచర్ల ఘటనలో ఏకంగా కేటీఆర్ పేరు తెరమీదకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో నెక్ట్స్ ఈ కేసులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోనున్నాయనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

**పాట్నా, నవంబర్ 13:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ధాన్యం దళారుల పాలు



- వారం రోజులుగా కేంద్రాల వద్దనే ధాన్యం
- బోనస్ దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 13 :** క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వద్ద లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# రాజకీయం కోసం దాడులు సరికాదు

**మమ్ములను బలిపశువులు చేయకండి**

**ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం**



**హైదరాబాద్,నవంబర్ 13 :** రాజకీయాలు చేసుకోండి.. కానీ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయకండని రాజకీయ నాయకులకు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన అధికారులపై దాడి చేయడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బండలు.. కర్రలతో దాడి చేశారని.. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు.కులగణన చేసే సమయంలో కూడా అధికారులు, సిబ్బందిపై మాటలతో దాడి చేస్తున్నారని.. ఇది మంచి పద్ధతి కాదన్నారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి జరిగితే ఐఏఎస్ సంఘాలు ఖండించలేదని.. ఉద్యోగ సంఘాల నేతలుగా మేం ఆ దాడిని ఖండిస్తున్నామన్నారు. కలెక్టర్, అధికారులపై దాడిచేసిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులతో విధి నిర్వహణ సమయంలో మా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగచర్ల దాడి తర్వాత తెలంగాణాలో ఉద్యోగులు భయంతో పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు భూసేకరణ జరగకుండా ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. లగచర్లలో మొన్నటి దాడి చూస్తే సిగ్గుగా ఉందని.. ఈ ఘటనతో తర్వాత ఒంటరిగా మహిళా వెళ్లి ఉద్యోగం చేస్తదా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు జనాలను రెచ్చగొట్టకుండా.. చైతన్యపర్చాలని సూచించారు. లగచర్ల దాడికి నిరసనగా 2024, నవంబర్ 14వ తేదీన లంచ్ అవర్లో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.

# 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, నవంబర్ 13 :** ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

న్యూఢిల్లీ,నవంబర్13(ఆర్ఎన్ఎ): రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే బస చేశారు. అనంతరం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి తరపున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాడి నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరపున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

**హైదరాబాద్,నవంబర్13 :** నగరంలోని బతుమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మానాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో మాట్లాడారు. చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయని రంగనాథ్ తెలిపారు.

# గురివింద సామెత చందంగా కేటీఆర్ వ్యవహారం !

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కేటీఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్



అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

# అవినీతి వ్యవహారాల్లో కేంద్రం స్పందించేనా?

- బీజేపీ చిత్తశుద్ధి నిరూపించుకునేనా
- అమృత్ టెండర్లతో సహా కాళేశ్వరంపైనా విచారించగలదా



**న్యూఢిల్లీ, నవంబర్ 13 :** అవినీతి వ్యవహారాల్లో కేంద్రం ఎప్పుడూ నిజాయితీగా వ్యవహరించడం లేదు. అవినీతి వచ్చిన సందర్భాల్లో విచారణలు జరగడం లేదు. అవినీతి నేతలను నిలదీయడం లేదు. కేసులు కూడా తెమలడం లేదు. కేవలం ఇడి, సిబిఐలు దాడులు చేయడం, జైళ్లకు పంపడం, విచారణలు సాగడం, బెయిళ్లు రావడం షరామామూలుగా మారింది. ఈ క్రమంలో దేశంలో రాజకీయ నేతలకు కేసుల భయం లేకుండా పోయింది. బిఆర్ఎస్ నేతల అవినీతి, జగన్ అవినీతిపైనా చర్యలు లేవు. ఇప్పుడు రేవంత్‌పైనా కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని, కాంగ్రెస్ కోసం ఎన్నికల ఖర్చును పంపుతున్నారని, రాహుల్‌కు కప్పం కడుతున్నారని ప్రధానంగా బిజెపి కూడా ఆరోపిస్తోంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఢిల్లీ వేదికగా ఆరోపణలు చేయడం వెనక కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడం ద్వారా బిజెపికి మేలు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఇటీవలే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలపైన మాట్లాడి అక్కడి ఓటర్లను ప్రభావింత చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి మరీ కాంగ్రెస్ సర్కార్‌ను, రేవంత్ తీరును గట్టిగా విమర్శిస్తూ మాట్లాడటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే అమృత్ పథకంలో అవినీతికి తెరలేపారని చెప్పే ప్రయత్నం చేయడం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు, ఏకంగా రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీకి తన స్వంత అల్లుడి కోసం భూములు కట్టబెడుతున్నారని అందులో భాగంగా అక్కడి ప్రజలు తిరగబడ్డారని ఢిల్లీ పర్యటనలో చెప్పే ప్రయత్నం చేశారు. అటు బీజేపీకి– ఇటు బీఆర్ఎస్‌కు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్. ఈ నేపథ్యంలో కేటీఆర్ కామెంట్స్ ఎంతో కొంత బీజేపీకి లాభం చేకూర్చే అంశం అనే చెప్పాలి. ఇదంతా బిజెపితో కలిసి ప్లాన్ చేశారని రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇది ఆ రెండు పార్టీల వ్యూహంలో భాగమా.. లేక తనపై ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారా అన్నది మాత్రం ఇప్పటికిప్పుడు చెప్పలేకపోయినా రానున్న రోజుల్లో బీజేపీ– బీఆర్ఎస్ దోస్తానా బయట పడనుంది. ప్రస్తుతం కేటీఆర్ ఢిల్లీ యాత్ర మాత్రం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చకు దారి తీసిందనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు. తెలంగాణలో జరిగిన అమృత టెండర్ల స్కాంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కి తెలంగాణ ఏటీఎంలా మారిందని ఆరోపించిన ఆయన... తెలంగాణలో జరుగుతున్న అవినీతి పైన స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి గురించి మహారాష్ట్ర ఎన్నికల్లో మాట్లాడడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా తెలంగాణ అమృత్ టెండర్లలో అవినీతిపైన ఫిర్యాదు చేశామని ప్రధానమంత్రి స్పందిస్తారో లేదో చూడాల్సి ఉంది. నరేంద్ర మోడీ, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే అమృత్ టెండర్లలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇది బిజెపి చిత్తశుద్ధికి ఒక పరీక్ష అని గుర్తించాలి. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబ సభ్యులకు టెండర్లు ఇచ్చారని కేటీఆర్ ఆరోపణ. రూ. 8888 కోట్లపైగా టెండర్లు ప్రభుత్వం పిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ అవినీతిపై చర్యలకు దిగితే గతంలో కాళేశ్వరం ఎటిఎం అన్న ప్రధాని మోడీ బిఆర్ఎస్‌పైనా చర్యలు తసీఉకోవాల్సి ఉంటుంది. ఇది బిజెపి చేస్తేనే చిత్తశుద్దిగా కేంద్రం వ్యవహరించినట్లుగా చూడాలి. లేకుంటే లోపాయకారి వ్యవహారం ఉన్నట్లే. తెలంగాణలో జరుగుతున్న అనేక అవినీతి కార్యక్రమాలపై ఎండగడ తామన్న బిజెపికి ఇదో మంచి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకున్నా టెండర్లు కట్టబెట్టారంటున్నారు కేటీఆర్. ఇందుకోసం అన్ని అర్హతలు ఉన్న ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ ఉపయోగించారన్నారు. కానీ టెండర్లు గెలుచుకున్న కంపెనీ కేవలం 20 శాతం పనులనే చేస్తుందన్నారు. మిగిలింది అంతా కేవలం రెండు కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకి ఇచ్చారని అంటున్నారు. ఈ మేరకు ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్చేంజికి సమాచారం ఇచ్చారన్నారు. అమృత్ టెండర్లపైన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు కేటీఆర్. తనపై ఎలాంటి కేసు పెట్టుకున్నా, విచారణలు చేసుకున్నా భయం లేదంటున్న కేటీఆర్ తనపై వచ్చిన ఆరోపణలపైనా విచారణ కోరాలి. తాను సుద్దపూసనని చెప్పడం సరికాదు.

# మణిపూర్‌లో చల్లారని హింస

## మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు

**ఇంఫాల్, నవంబర్ 13 :** మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్ లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిపాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

# తిరుమలలో సామాన్యుల దర్శనం కోసం చర్యలు

## కౌంటర్ల వద్ద టోకెన్లు ఇచ్చేలా నిర్ణయం

**తిరుమల, నవంబర్ 13 :** తిరుమలలో భక్తులకు సులభ దర్శనం కోసం అధికారులు కృషి చేస్తున్నారు. దర్శనం కోసం నేరుగా వచ్చే భక్తులకు వేంకటేశ్వరుడి దర్శన టికెట్ల కేటాయింపు పక్రియను మరింత సులభతరం చేసినట్లు టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు దర్శన టికెట్ల నూతన కౌంటర్ ను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. కౌంటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా యాత్రికుల వద్ద వివరాలు తీసుకుని మొదటి టికెట్ ను కేటాయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ ?. గతంలో ఉన్న వేంకటేశ్వరుడి కౌంటర్ క్యూలైన్లలో వర్షం పడినప్పుడు యాత్రికులు ఇబ్బంది పడటాన్ని గుర్తించి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు. రోజుకు 900 టికెట్లను ఆఫ్ లైన్ ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో టికెట్ కేటాయింపునకు మూడు నుండి నాలుగు నిమిషాల సమయం పట్టేదనీ, ప్రస్తుతం ఒక నిమిషంలో టికెట్ కేటాయించేలా అప్లికేషన్ లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. ఐదు కౌంటర్ల ద్వారా యాత్రికులు సులభతరంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఇ సత్య నారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఏఈవో కలప్పయ్య, ఇతర అధికారులు పాల్గన్నారు.

# సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

- పదవి కోసం ఎంతటికైనా తెగిస్తాడు
- గతంలో ప్రభుత్వాన్ని కూల్చటానికి ఎన్నో కుట్రలు చేశాడు

**అమరావతి, నవంబర్ 13 :** సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడని, పదవి కోసం ఎంతటికైనా దిగజారుతాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ఫెయిల్ కావాలని ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుంచే అంతర్జాతీయ అంశంగా వైసీపీ పాలనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్టీఆర్ నటన కంటే చంద్రబాబు నటన మాములుగా లేదని విమర్శించారు. తాడేపల్లి నివాసం నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ డ్రామా బడ్జెట్ అని వ్యాఖ్యనించారు. కూటమి ప్రభుత్వం మోసాలు, అబద్ధాలు బయటకు వస్తాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, గవర్నర్ ప్రసంగంలోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై చంద్రబాబు ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా దుష్ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లని, రూ. 12 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లు అప్పులంటూ తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. చివరకు రూ. 6 లక్షల 46 వేల కోట్లు చేసిందని బడ్జెట్‌లో పొందుపరచారని ఆరోపించారు.

# మరోమారు మోడీ విదేశీ పర్యటన

- 17 ఏళ్ల తరవాత తొలిసారిగా నైజీరియాకు ప్రధాని
- 16 నుంచి 21 వరకు వివిధ దేశాల్లో మోడీ పర్యటనలు

**న్యూఢిల్లీ, నవంబర్ 13 :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు ఖండాల్లో మూడు దేశాలు పర్యటించనున్నారు. నవంబర్ 16 నుంచి 21 వరకు ఆయన ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు. గ్లోబల్ సౌత్ నినాదంతో ప్రపంచం లోని దక్షిణ దిక్కున ఉన్న దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రధాని మోదీకి ఈ మూడు దేశాల పర్యటన వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. ఆయా దేశాలతోనే కాదు, ఆ ఖండాలతోనే సంబంధాలను మరింత మెరుగుపరు చుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు ఖండాల పర్యటన వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలతో పాటు కరేబియన్ దీవుల్లో దేశాలతో భారత బంధం మరింత దృఢోపేతం కానుంది.ప్రధాని మోదీ నైజీరియా పర్యటన విశేషాలను గమనిస్తే.. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలిసారిగా నైజీరియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధాని మోడీ, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇవి రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయి. భారత్, నైజీరియా దేశాలు 2007 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం అందించే ఒప్పందాలు కూడా ఉన్నాయి. దాదాపు 200 భారతీయ కంపెనీలు నైజీరియాలో ఇప్పటికే 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. ప్రధాని మోదీ ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడిజనీరో నగరంలో జరగనున్న జి20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ–20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. ప్రస్తుతం బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో పాటు భారతదేశం కూడా ఉ20 ట్రోకాలో భాగంగా ఉంది. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై భారతదేశ వైఖరిని వ్యక్తపరుస్తారు. భారతదేశంలో ఉ20 న్యూఢిల్లీ లీడర్స్ స్టేట్‌మెంట్ ఫలితాలను కూడా సమీక్షిస్తారు. అంతే కాకుండా జి–20లో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ప్రపంచ నేతలతో కూడా ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ప్రధాని మోదీ గయానా పర్యటన చారిత్రక సందర్భంగా మారింది. గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. గయానాలో వలస పాలకుల కారణంగా భారత సంతతి ప్రజలు శతాబ్దాల క్రితమే వెళ్లి స్థిరపడ్డారు. అక్కడి జనాభాలో 31 శాతం హిందువులు ఉన్నారు. 2023లో ప్రెసిడెంట్ అలీ ఇండోర్‌లో జరిగిన 17వ ప్రవాసీ భారతీయ దివస్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రవాసీ భారతీయ సమ్మాన్‌తో ఆయన్ను సన్మానించారు. గయానాలో భారత ప్రధాని మోదీ, ఆ దేశాధ్యక్షుడు అలీ, ఇతర సీనియర్ నాయకులతో కీలక చర్చలు జరుపుతారు. అలాగే గయానీస్ పార్లమెంటును ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. భారతీయ ప్రవాసుల ప్రధాన సమావేశంలో కూడా ప్రధాని పాల్గొంటారు. ప్రధాన మంత్రి ఇక్కడ జరిగే రెండవ అంఖీఎఅక్షఓ–ఇండియా సమ్మిట్‌లో కూడా పాల్గొంటారు. అంఖీఎఅక్షఓ సభ్యదేశాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## నాణ్యమైన ధాన్యంను కొనుగోలు చేయండి

- **గ్రూప్-3 పరీక్షలను సజావుగా నిర్వహించండి.**
- **వరి ధాన్యం కొనుగోలు పై సమీక్షా సమావేశంలో సిఎస్ శాంత కుమారి**

**వారధి న్యూస్, వనపర్తి :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి కొనుగోలు, గ్రూప్ 3 పరీక్షలు, పత్తి కొనుగోలు, వైద్య శాఖ సేవలు, సమగ్ర కుటుంబ సర్వే పై కలెక్టర్లు, జిల్లా ఎస్పీ లతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రూప్ 3 పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా గ్రూప్ 1 తరహాలో సజావుగా నిర్వహించాలని కలెక్టర్లు, ఎస్పీ లకు సూచించారు. వరి ధాన్యం విషయంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాలలో డబ్బు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నమ్మకం కలిగించేందుకు కొనుగోలు కేంద్రాలకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ అధికారులు సందర్శనలు చేసి సమస్యలు నివారించాలి అని సూచించారు. పత్తి కొనుగోలు, నర్సింగ్ కళాశాలలు, సమగ్ర కుటుంబ సర్వే పై సమీక్ష చేపట్టారు. సర్వే వివరాలను అదే రోజు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వనపర్తి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి కొనుగోలు సజావుగా కొనసాగుతుందని, కొనుగోలు కేంద్రాల్లో తూర్పారబట్టే యంత్రాలు, ఫ్యాన్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇంటింటి సర్వే సజావుగా కొనసాగుతుందని, 55,089 కుటుంబాల సర్వే పూ-ర్తయినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో

జిల్లా ఎస్పీ గిరిధర్, సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సమగ్ర సర్వేకు వెళ్ళే ముందు తప్పనిసరిగా ఇంటి యజమానికి సమాచారం ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్ , కొల్లాపూర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కు వెళ్ళే ముందు తప్పనిసరిగా ఇంటి యజమాని కి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ %ఖ% సంతోష్, ఆకస్మికంగా పరిశీలించారు. కొల్లాపూర్ పట్టణంలోని 19 వార్డు లోమరాఠీ కృష్ణయ్య ఇంటి దగ్గర జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను , ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. ఇంటి యజమానులు సహకరిస్తున్నారా అని ఏన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు.సర్వే కు వెళ్ళే ముందు ఇంటి యజమానులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలియ జేశారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సర్వే ను జాగ్రత్తగా ఎలాంటి లోపాలు జరుగకుండా నిర్వహించాలని సూచించారు. వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను చూసి నివేదికలను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు.

ప్రొఫార్మాలు పూరించేందుకు కోడింగ్ ను ఉపయోగించాలని ఎన్యుమరేటర్ లకు సూచించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని అన్నారు. ప్రతీ ఎన్యుమరేటర్ ఇళ్లను సందర్శిస్తూ సర్వే

ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీ లాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాహసిల్దార్ విష్ణువర్ధన్ రావు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

- **జిల్లాలో 33 కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు**
- **పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు 9,478**
- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తన కార్యాలయం నుండి, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లపై బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డిఇఓ గోవిందరాజులు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లాలో 9,478, మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 33 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇందులో పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం 03 కేంద్రాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 9,478, మంది అభ్యర్థుల లో 5453 మంది పురుషులు,4025 మహిళా అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారనీ గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణ కొరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వివరించారు.





## ఏకో పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదేశం**

**వనపర్తి, వారధి న్యూస్:** వనపర్తి పట్టణంలోని ఏకో పార్కును సుందరంగా తీర్చిదిద్దడానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు ఇచ్చారు. బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అటవీ సంరక్షణ, గిరిజనుల పోడు పట్టాల సమస్యలు, రెవెన్యూ, అటవీ శాఖ భూ వివాదాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏకో పార్కును ప్రజల శ్రేయస్సు కోసం సుందరంగా తీర్చిదిద్దడానికి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అటవీ శాఖకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పార్కులో ప్రజలు సేదతీరేందుకు, వ్యాయామం, ఉదయం నడక, సైక్లింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పోడు పట్టాల విషయంలో, గత సంవత్సరం 3,214 దరఖాస్తులు వచ్చి, 676 దరఖాస్తులు ఎఫ్.ఆర్.సి ద్వారా ఆమోదం పొందాయని, వాటిలో 311 దరఖాస్తులు జిల్లా కమిటీ ద్వారా ఆమోదించబడ్డాయని అటవీ శాఖ అధికారులు కలెక్టర్‌కి వివరించారు. అలాగే, 364 దరఖాస్తులు తిరస్కరించబడగా, మిగిలిన 2,565 దరఖాస్తులు ఎఫ్.ఆర్.సి ద్వారా తిరస్కరించబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో లేవని వివరించారు. అదనంగా, వనపర్తి మండలంలోని దత్తయపల్లి నుండి ముందరి తాండా వరకు మరియు అంజనగి తాండాకు సి.సి. రోడ్డుకు అటవీ శాఖ అనుమతి లభించిందని, అలాగే కర్నే తాండా, దత్తయపల్లి, దొంతికుంట తాండా పరిధిలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి భూ సమస్యలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి, వారధి న్యూస్:** యువత గంజాయి, డ్రగ్స్, మరియు ఇతర మత్తుపదార్థాలకు బానిసగా మారి తమ జీవితాలను నాశనం చేసుకోకుండా, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఇష్టమైన రంగాల్లో రాణించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ మరియు పీజీ కళాశాలలో, భారత ప్రభుత్వం య-ువజన సర్వీసులు %డ% క్రీడల మంత్రిత్వ శాఖ వారి నెహ్రూ యువ కేంద్రం, మై భారత్, మరియు నిస్వార్ధ అర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్ నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రావుల గిరిధర్ వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మారకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల కారణంగా యువత భవిష్యత్తు ముప్పులో పడుతుందని, దీనివల్ల దేశ అభివృద్ధికి నష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసల వుతున్నారని, ఈ పరిస్థితి అరికట్టేందుకు క్షేత్రస్థాయి పోలీసు యంత్రాంగం మరింత పటిష్ఠం చేయనున్నట్లు తెలిపారు. నేటి కాలంలో వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకుంటూ యువతా తరం ముందుకు సాగుతుండగా, కొందరు సరదాగా సెల్‌ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటు పడుతూ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటున్నారని ఆయన అన్నారు. యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే కఠోర సాధన, నిబద్ధత అవసరమని, సమయాన్ని వృథా చేయకుండా కఠోరంగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ యువతకు పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఎస్పీ సీఐ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన అధికారి కోటా నాయక్, ఎస్సై సునిత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. ఉమ, అధ్యాపకులు ధాంసింగ్, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సునీత, రాఘవేంద్ర, నాగలక్ష్మి, నిస్వార్ధ అర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్, సభ్యులు శరత్, కళ్యాణ్, కార్తీక్, మహేష్, ప్రవీణ్, భీమేశ్వర్, పవన్ కళ్యాణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల కావలసిన భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ కే సీతారామారావు**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట ఎత్తిపోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణలను వేగవంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూర్ చారగొండ, తాడూరు, తెల్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న ప్యాకేజీలు 27వ,28వ,29వ,30వలో గల 143 ఎకరాల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కావలసిన భూసేకరణను రెవెన్యూ అధికారులు, సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందవలసిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్సీ సత్యనారాయణరెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కేఎల్ఐ డిటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## బిసి గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా అరవింద్ చందుపట్ల

- **నియామకపత్రాం అందించిన జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య**
- **బీసీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : అరవింద్ చందుపట్ల**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ బీసీ స్టూడెంట్ అసోసియేషన్ నుండి హైదరాబాద్ జనరల్ సెక్రెటరీగా సికింద్రాబాద్ కు చెందిన అరవింద్ చందుపట్ల ను నియమించారు. ఈ నియమాక పత్రాని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం అరవింద్ కు అందజేశారు. నా పై నమ్మకంతో ఈ బాధ్యత ను అప్పజెప్పిన పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. బిసి అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా బిసి స్టూడెంట్ నాయకుడు అరవిందు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీ ఆత్మహత్య ఘటనపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్




**వారధి న్యూస్, వనపర్తి :** బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ రెండవ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ అనే విద్యార్థిని ఆత్మహత్య విషయంలో ఆత్మహత్య వెనుక అనుమానాలు ఉన్నాయని, తగిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) డిమాండ్ చేసింది. ఈ నేపథ్యలో, వనపర్తి జిల్లా ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ మాట్లాడుతూ, స్వాతి ప్రియ ఆత్మహత్యపై ఆందోళన వ్యక్తం చేసి, దీనిపై నిరసన తెలుపడానికి ట్రిపుల్ ఐటీ వద్దకు వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై సెక్యూరిటీ సిబ్బంది ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో సాయికుమార్ అనే కార్యకర్త తలకు బలమైన గాయమై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడిలో ఎనిమిది మంది కార్యకర్తలు గాయపడినప్పటికీ, ఇప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన రాకపోవడం దురదృష్టకరమని అన్నారు.

**ఏబీవీపీ డిమాండ్లు:**

1. విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్య పై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలి.
2. దాడికి కారణమైన సిఎస్ఓ రాకేష్ మరియు సంబంధిత సెక్యూరిటీ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి.
3. సిఎస్ఓ రాకేష్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది.

ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ, నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఓంమేష్, బంటి, గణేష్, చరణ్, శంకర్, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ ప్రజల ఇలవేల్పు ఈదమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమ ఏర్పాట్ల ను బుధవారం మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈదమ్మ తల్లి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు పాడి పంటలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1939 సంవత్సరంలో వెలసిన శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నది. నూతన దేవాలయాన్ని విశాలమైన రాతి గర్భాలయము, మహా మండపములను సుందరంగా తీర్చిదిద్ది, "ఆగమశాస్త్ర" పండితుల ప్రావీణ్యం గల "స్థపతి" పర్యవేక్షణలో నూతన గుడి నిర్మాణం పూర్తిచేశామన్నారు. ఈ ప్రాంత రైతాంగం పాడిపంటలతో పశు సంపదతో

పచ్చగా ఉండేటట్లు ఆ అమ్మవారి చల్లని చూపులు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ పునర్నిర్మాణ కార్యక్రమము చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## కొనసాగుతున్న ఇంటింటి సర్వే

**వారధి న్యూస్, ఆత్మకూరు.** ఆత్మకూరు పట్టణంలో బుధవారం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతున్నది. పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో జరిగిన జరుగుతున్న సర్వేలో కుటుంబ యజమాని పేరు ,కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి వివరాలు, ఫోన్ నెంబర్ ,ఆస్తులు వివరాలు సేకరించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా కుటుంబ యజమానులు సర్వేకు సహకరించాలని, అడిగిన పూర్తి వివరాలని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమిలేటర్ అంజుమ్ షాహీన్ , మున్సిపల్ ఆర్ పి అంజమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్లను అప్పగించిన ఎస్ఐ





**వారధి న్యూస్: ఆత్మకూరు.** ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఫోన్ పోగొట్టుకున్న ఇద్దరు బాధితులకు ఎస్ఐ నరేందర్ ఫోన్ లను అందజేశారు. మదనాపురం మండలం దంతనూరుకు చెందిన కే కిరణ్ కుమార్ మే 1న దంతనూరు నుండి ఆత్మకూరు వస్తున్న సందర్భంలో బైక్ పై వస్తుండగా ఫోన్ పడిపోవడం జరిగింది. అదేవిధంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆనంద్ ఆగస్టు 15న ఆత్మకూరు పట్టణంలో బైక్ మీద నుండి ఫోను పడిపోవడం జరిగింది, పేరు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రైస్ చేసి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అట్టి ఫోన్లను నేడు బాధితులకు ఎస్ఐ నరేందర్ అప్పగించారు.



## రక్తదాన శిబిరం విజయవంతం

**వారధి న్యూస్,ఆత్మకూరు :** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద సేవా సమితి, అవోప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మొత్తం45 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్ రెడ్డి, స్థానిక ఎస్. ఐ నరేందర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ దంపతులు, కౌన్సిలర్ అశ్విన్ కుమార్, పాలమూరు రామకృష్ణ మఠ్ ప్రతినిధి రాజ్ మల్లేష్, రిటైర్డ్ టీచర్ సూర్యనారాయణ గణిత ఉపాధ్యాయులు . ఎం.వి. రామన్ విద్యాసంస్థ డైరెక్టర్ మొగిలి అన్నీ శ్రీధర్ గౌడ్ దంపతులు రక్తదాన శిబిరాన్ని సందర్శించి దాతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఇందులో. పాల్గొన్నారు. సేవా సమితి సభ్యులు దివాన్ జి ప్రభాకర్ రావు గారు టీచర్ సంతోష్ గారు టీచర్ లింగన్న, టోపీ శీను , మన్యం వర్ధన్ రెడ్డి, కోట్ల వెంకటేష్ , రాజేష్ అనిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలి

- విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
- ప్రభుత్వ బాలుర హై స్కూల్లో అవగాహనా కార్యక్రమం.!
- ట్రాఫిక్ సిఐ.చంద్రశేఖర్ పిలుపు!




**వారధి న్యూస్, షాద్ నగర్ :** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని షాద్ నగర్ డివిజన్ ట్రాఫిక్ సీఐ. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్లో విద్యార్థిని,విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,,,విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థినీ,విద్యార్థులు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చిలుముల సుహాసిని రెడ్డి

**వారధి న్యూస్ , మెదక్ బ్యూరో :** నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, మెదక్ లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీమతి చిలుముల సుహాసిని రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన ఉదయం 11 గంటలకు బాలల దినోత్సవం దేశభక్తి గేయాలు పోటీ మరియు మ్యూజికల్ చైర్ పోటీ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15 వ తేదీ పాటల పోటీ నిర్వహణ ఉంటుందని,16 వ తేదీన పుస్తక ప్రదర్శన, వ్యాచారచన పోటీ , క్రీడల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ, ఇంటర్నెట్ ఉపయోగం సంబంధిత కార్యక్రమాలు, 17వ తేదీ ఆదివారం చదరంగం పోటీ, 18వ తేదీన వకృత్వ పోటీ, నేటి సమాజంలో గ్రంథాలయాలు పాత్ర, మాదక ద్రవ్యాల నిర్మూలన చర్యలు, 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు 20వ తేదీ ముగింపు సమావేశం లో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎస్ ఎస్ వంశీ కృష్ణ కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## శ్రీసత్య లయన్స్ చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**వారధి న్యూస్,మహబూబాబాద్ జిల్లా: :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దమరావంచ గ్రామపంచాయతీలో భూక్యా పద్మ, ధర్మారెడ్డి, గడీల రమేష్, నునావత్ రవి, కొమ్మలు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా పద్మ మాట్లాడుతూ శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఏజెన్సీ ప్రాంతమైన దమరావంచ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు గ్రామంలో ఉన్న పేదలు కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షల నిమిత్తం చూయించుకోవాలని అన్నారు ఏజెన్సీలో ఇలాంటి క్యాంపులు నిర్వహించి, పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు అనంతరం దామరవంచ ప్రాథమిక పాఠశాల నందు న్యూట్రిషన్ కీట్స్ అందజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలునాయక్, దామరవంచ గ్రామ పెద్దలు ధర్మారెడ్డి, గడిల రమేష్, భూక్య పద్మ భద్రు నాయక్, నునవత్ రవి, కొమ్మాలు, సన్నుపా సుదర్శన్, ఏఎన్ఎం సరిత, రమాదేవి, ఆశ కొట్టెం స్వరూప, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పి ఆర్ ఓ మోహన్ నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, సూపర్వైజర్ వాంకుడు రమేష్ పవర్, దామరవంచ గ్రామ ఆశ భద్రమ్మ, పూణెం లక్ష్మీనారాయణ, గడిల్ల మహిపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్ - 3 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ..
- పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ లతో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ల ఏర్పాటు చేయాలి..
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి...



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి టి.జి.పి.ఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు,సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు చైర్మన్ సూచించారు. గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల వివరాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు,ఇతర ముఖ్యమైన సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో స్టోర్ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని,పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని,దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని చైర్మన్ సూచించారు. పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని చైర్మన్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి 3 నుంచి 4 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని,పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని చైర్మన్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమించాలని, ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్,సంబంధించిన అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని

- మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** రైతు నుండి ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ దేవి తెలిపారు మంగళవారం మెదక్ మండలంలో మాచవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డిఓ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు,. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబందిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీనియా నుంచి వాపస్ వచ్చిన జగిత్యాల జిల్లా వాసి

- ఏజెంట్ మూడున్నర లక్షలు ముంచేశాడని 'ప్రవాసీ ప్రజావాణి' లో ఫిర్యాదు..




**వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి :** యూరప్ లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మూడున్నర లక్షల రూపాయలు తీసుకున్న ఏజెంట్ ఆర్మీనియాకు తీసుకెళ్లి అక్కడి నుంచి వాపస్ పంపించాడని తనకు న్యాయం చేయాలని ఒక బాధితుడు హైదరాబాద్ లోని 'ప్రవాసీ ప్రజావాణి' లో ఫిర్యాదు చేశాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం అయితుపల్లి కి చెందిన కూన రాములు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఒక లైసెన్సుడ్ ఏజెన్సీ ద్వారా గత సెప్టెంబర్ 25న ఆర్మీనియాకు వెళ్లి అక్కడ ఉద్యోగం లభించక జనవరి 30న వాపస్ వచ్చాడు. ఆర్మీనియా నుంచి వాపస్ రావడానికి లక్షా 45 వేల రూపాయలు ఖర్చు చేశానని ఆయన తెలిపారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలంలో కొత్రతండా గ్రామ పంచాయతీలోని బదిలితండాకు చెందిన సభవట్ పుల్యా నాయక్(82) అనారోగ్యంతో మరణించారు. అతని మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజు నాయక్, గోవింద్, రాజు నాయక్, మంగ్య, రాంసింగ్, రవీందర్, లచ్చిరాం, హరిచందర్, శంకర్, ఖంధర్, మోతిలాల్ తండా వాస్తవ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న జిల్లా స్థాయి జోనల్ గేమ్స్.

- ఆకట్టుకుంటున్న బాలికల ప్రత్యేక కార్యక్రమాలు.

**వారధి న్యూస్, షాద్ నగర్ :** ఒకవైపు ప్రత్యేక కార్యక్రమాలతో మరోవైపు గేమ్స్ లలో బాలికలు చూపరులను ఆకట్టుకుంటూ దూసుకేళ్తున్నారు కమ్మదనం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థినీలు. 10వ జిల్లా స్థాయి జోనల్ గేమ్స్ కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం అట్టహాసంగా ప్రిన్సిపాల్ విద్యుల్లతతో,జాయింట్ సెక్రటరీ సంతోషి లతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన పోటీలలో కమ్మదనం గురుకుల బాలికలు ఆటలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ పోటీలలో 14 గురుకుల పాఠశాలలకు చెందిన బాలికలు సుమారు 1200 మంది పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ మీడియా కు తెలిపారు. వీరితో పాటు బోధన,బోధనేతర సిబ్బంది 250 మంది పాల్గొంటున్నారన్నారు. ఈ గేమ్స్ లలో పాల్గొంటున్న విద్యార్థినీ,విద్యార్థులకు కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత పౌష్టికాహారం తో పాటు బాలికలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామన్నారు. కాగా,రెండవ రోజు కబడ్డీ, వాలిబాల్ పోటిలలో బాలికలు అప్రతిహాసంగా దుసుకుపోతున్నారు.



# మెతుకు సీమకు ఇంటిగ్రేటెడ్ ఏది?

- నియోజకవర్గానికి ఒక సమీకృత గురుకులం ఏర్పాటు కలేనా!
- మెదక్-నర్సాపూర్ లో స్థలం కేటాయింపు
- అయినా మంజూరు కానీ దుస్థితి
- పాలకులు చొరవ చూపాలంటున్న విద్యావేత్తలు

**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే గొడుగు కింద చదువుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ "ను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తామని నిర్ణయించింది ఇందుకోసం 25 ఎకరాలు విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించనుంది ఇందులో భాగంగా 28 నియోజకవర్గాల్లో గత నెల 11న భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో మెదక్ జిల్లాకు మాత్రం స్థానం దక్కలేదు. దీంతో జిల్లాలోని ఉన్నత విద్యావేత్తలు. విద్యార్థులు నిరాశకు లోనవుతున్నారు. మెదక్ జిల్లాలో మెదక్- నర్సాపూర్ రెండు నియోజకవర్గాలు ఉన్నాయి విద్యలో రాష్ట్రంలోనే ఈ జిల్లా అత్యంత వెనుకబాటుకు గురైంది. అయితే కుల రహిత గురుకుల పాఠశాలల నిర్మాణం కోసం ఇప్పటికే మెదక్ నియోజకవర్గంలో ఉన్న రామయంపేటలో నరసాపూర్ నియోజకవర్గంలో జక్కుపల్లి గ్రామం వద్ద 25 ఎకరాలు చొప్పున 50 ఎకరాలను అధికారులు గుర్తించి ఉన్నత అధికారులకు నివేదికను అందించారు. కానీ జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కాలేదు.

## ఉన్నత విద్యకు దూరం

మెతుకు సీమలో పీజీ. ఇంజనీరింగ్. మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదువుతున్న వారు అతి తక్కువే. కనీసం కాంగ్రెస్ పాలనలోనైనా ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందంటూ ఆశగా చూస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న పలు జిల్లాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు కాగా భవన నిర్మాణాలకు సీఎం. మంత్రులతో పాటు ఇతర నాయకులు గత నెల 11న రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో శంకుస్థాపన చేశారు. అవి జిల్లాకు మంజూరైన ఎస్సీ. ఎస్టీ,. బీసీ. మైనార్టీ విద్యార్థులంతా ఒకే చోట నాలుగు నుంచి ఇంటర్ వరకు 2500 మంది చదువుకునేందుకు వీలుంటుంది. అలాగే అన్ని విభాగాల వారు. విద్యార్థులు అంతా కలిపి ఒకేసారి కూర్చొని భోజనం చేసేందుకు డైనింగ్ హా హాల్ తో పాటు సకల సౌకర్యాలతో నిర్మాణాలు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా పలు రకాల క్రీడల కోసం మైదానాలను ఏర్పాటుకుప్రణాళికలు రూపొందిస్తున్నారు. విద్యలో అత్యంత వెనుకబాటుకు గురైన మెదక్ జిల్లాలోని మెదక్-నర్సాపూర్ నియోజకవర్గాలు ఉండగా ఒక్క నియోజకవర్గానికైనా మంజూరు కాకపోవడంతో ప్రభుత్వం పై పెదవిధిస్తున్నారు ఇప్పటికైనా ఇక్కడి పాలకులు స్పందించి కనీసం ఒకటైన కుల రహిత గురుకులాన్ని మంజూరు చేయించాలని కోరుతున్నారు.

### సీఎం దృష్టికి తీసుకెళ్లా



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మెదక్ నియోజకవర్గానికి మంజూరు చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లా. ఈ విషయంపై సీఎం సానుకూలంగా స్పందించారు. మంజూరు చేయడంతో పాటు నిధులు కూడా వస్తాయి.

– మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- ప్రధాన కూడళ్ళు రహదారులు వెంట ఉన్న సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాలు ఉన్న ఫలితం శూన్యం
- చిన్న గూడూరు మండల పరిధిలో శిధిలావస్థకు చేరిన పట్టించుకోనీ సంబంధిత అధికారులు

**వారధి న్యూస్, మహబూబాబాద్ ప్రతినిధి :** ఏప్పుడు ఏమి జరుగుతుందో ఎవరు ఊహించలేరు కానీ ప్రతిక్షణాన్ని వీడియో లో నిక్షిప్తం చేసేలా ఏర్పాట్లు ఉంటే దేన్నైనా విశ్లేషించడం సులువు ముఖ్యంగా నేర సంఘటనలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో పోలీస్ విచారణకు వీడియో రికార్డుల ఫుటేజీలు ఎంతో ఉపయోగపడతాయి అందుకే పోలీస్ శాఖ ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటును ప్రోత్సహిస్తుంది పల్లె పట్టణం తేడా లేకుండా రోడ్ల వెంట ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కాలంలో సీసీ కెమెరాలు టీవీలు సర్వసాధారణం ఇంతటి అవసరమైన వాటిని దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు కానీ వాటి నిర్వహణపై పట్టించుకునే నాధుడే కరువయ్యాడు చిన్నగూడూరు గూడూరు మండల పరిధిలోనీ వివిధ గ్రామాల్లో దాతలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు శిథిలావస్థకు చేరుకున్నాయి పట్టణాలు గ్రామ ముఖద్వారాలు చౌరస్థాలు రద్దీ ప్రదేశాలలో రోడ్లపై విరివిరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసివాటి నిర్వహణ గాలికొదిలి వేయడంతో అందరి ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరు ల మారింది, నేరాల అదుపునకు సీసీ కెమెరాలు అందరూ ప్రోత్సహించారు, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంమని ప్రజల్లో అవగాహన కల్పించి నివాసాలు చౌరస్థలు రద్దీ ప్రదేశాలలో సీసీ కెమెరాలు టీవీలను ఏర్పాటు చేసిన ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది ఇప్పటికయినా శిధిలావస్థకు చేరిన సీసీ కెమరాలను మరమ్మత్తులు చేయించాలని సంబధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు





# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన గడ్డం అశ్వినికి రూ. 24,000, ముప్పనపల్లి గ్రామానికి చెందిన తొంగలి చంద్రకళ కి రూ. 26,000 విలువగల సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, బీసీ సెల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం నాగేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, మండల నాయకులు చిదరి సుమన్, చిట్యాల అరుణ్ కుమార్, కంచె రమేష్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు పల్ల లచ్చబాబు, ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల బాణయ్య, యూత్ నాయకులు గడ్డం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ పాలన కాదు.. రాక్షస పాలన

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, నవంబర్ 13 :** ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పరిపాలన అని చెబుతూనే రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చుపెట్టారు. న్యాయం కోసం ప్రజలు ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. నడి రాత్రి రైతులను అరెస్టు చేయడమే మీ రైతు రాజ్యమా..? అని ప్రశ్నించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలపై ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. జనం మిమ్మల్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, అక్రమంగా అరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అన్ని ఆధారాలతోనే మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేశాం

### ఐజి సత్య నారాయణ

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా లగచర్ల సంఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయ కుడు పట్నం నరేందర్ రెడ్డి ని ఎ1 గా నిర్ధారించినట్లు హైద్రాబాద్ మల్టీ జోన్ -2 ఐజి సత్య నారాయణ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాల యం ఆవరణలో జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ... అన్ని సాక్ష్యధారాలతో ముఖ్యంగా సాంకేతిక ఆధారాలతో నరేందర్రెడ్డి ని కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నిన్నటి వరకు ఎ1 గా భోగమోని సురేష్ ఉండేనని చెప్పారు. ఇప్పటి వరకు 21 మందిని రిమాండ్ చేసినట్లు, నిన్న 16 మంది ని, బుధవారం పట్నం నరేందర్ రెడ్డి తో పాటు మరో నలుగురు విశాల్, మహేష్, రమేష్, సాయిలు ను రిమాండ్ చేసినట్లు చెప్పా రు. మహేష్ అనే నిందితుడు సురేష్ రాజు సొంత సోదరు డు అన్నారు. లగిచర్ల దాడి లో ముఖ్య పాత్ర పోషించిన సురేష్ రాజు, దేవదాస్, గోపాల్ నాయక్, విజయ్, విఠల్ కోసం నాలుగు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని చెప్పారు. ఈ దాడి ఘటనలో పాల్గొన్న ఏ ఒక్కరిని కూడా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఈ సంఘటనలో ప్రతి ఒక్కరు దొరికేంతవరకు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. లగచర్ల దాడిలో తాము గుర్తించిన 42 మందిలో 19 మంది భూమి ఫార్మా ల్యాండ్ భూసేకరణ లో పోవడం లేదన్నారు. సురేష్ రాజు, మహేష్ లకు ఉన్న భూమి కూడా భూ సేకరణ లో పోకున్న జిల్లా కలెక్టర్ తదితర అధికారులను మభ్య పెట్టి ఉద్దేశ్య పూర్వకంగా గ్రామంలోకి తీసుకువెళ్లి దాడి చెయ్యాలని తాము ముందు నుంచి అనుకున్నట్లు ముందస్తు కుట్ర పన్నారని చెప్పారు. మూడు కేసులతో పాటు మరో కిడ్నాప్ కేసు కూడా నమోదు చేసినట్లు చెప్పారు. అతి త్వరలో అందరిని పట్టుకుంటా మన్నారు. సంఘటన స్థలంలో కారంపొడి, లిక్కర్ ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ప్రత్యక్ష సాక్షులు సాంకేతిక ఆధారాల ద్వారా అరెస్టు చేయడం జరిగిందన్నారు. అనుమానంతో అరెస్టు చేసిన 35 మందిని పోలీస్ స్టేషన్ నుంచి పంపీయడం జరిగిందన్నారు.

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
Public Voice స్పందన

# రేపటి భారత భాగ్యవిధాతలు బాలలు



భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, న్యాయవాది, రచయిత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం వేదికగా ప్రతి ఏట దేశవ్యాప్తంగా 1957 నుంచి "బాలల దినోత్సవం లేదా బాల దివస్" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతిపిత గాంధీని అన్నగా భావించడంతో జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ముద్దుగా "చాచా నెహ్రూ" అని పిలుచుకునే వారని మనకు తెలుసు. బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్భంధ ఉచిత విద్యను కల్పించి, బాలల హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలిగారు. 1855లో బాలల ఫిలిమ్ సొసైటీని స్థాపించి పిల్లల ఇతివృత్తంగా సినిమాలు రావాలని కోరుకున్న ఘనుడు మన నెహ్రూ. బాలల సమ్మిళిత అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వర్గాల పిల్లల సమగ్రాభివృద్ధిని కోరుకొని ఆ దిశగా అడుగులు వేశారు. బాలల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏట 20 నవంబర్ రోజున "ప్రపంచ బాలల దినం", 01 జూన్ రోజున "అంతర్జాతీయ బాలల దినం" నిర్వహించడం పరిపాటి అవుతున్నది. నెహ్రూ మరణానంతరం భారత పార్లమెంట్ తీసుకున్న తీర్మానం ప్రకారం 14 నవంబర్‌న బాలల దినం జరుపుకోవడం ప్రారంభమైనది. చాచా నెహ్రూ 14 నవంబర్ 1889న జన్మించారని మనకు తెలుసు. నేటి భరతమాత బిడ్డలు, రేపటి ఉజ్వల భవిత కలిగిన అన్ని వర్గాల భారత బాలలకు ఉచిత విద్య, వైద్యం, హక్కుల పరిరక్షణ, కనీస అవసరాల కల్పన, పారిశుద్ధ్యం జరిగినప్పుడే రేపటి భారతం అభివృద్ధి దిశగా ఎదుగుతుంది. స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరం అవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన ఉచిత విద్య కలగానే మిగిలి పోయింది. వీధి బాలలు నేటి డిజిటల్ భారతాన్ని వెక్కిరిస్తున్నారు. బలవంతపు భిక్షాటన మన కళ్ల ముందు జడలు విప్పుతోంది. బాలికలను అక్రమ రవాణా చేసి బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎండమావులే అవుతున్నాయి. ప్రమాదకరమైన పరిశ్రమల్లో చిన్నారుల భవిష్యత్తు మడి మసిబొగ్గు అవుతున్నది. నేటి ప్రతి చిన్నారి రేపటి ఓ అద్భుత నిధి. భావిభారత బాలల పెంపకం, విద్య, పోషకాహారం, బాలల హక్కులు, ఆరోగ్యం లాంటి పలు సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నేటి బాలల దినోత్సవ వేదికలు వినియోగించబడాలి. రేపటి భారత చరిత్రను ప్రభావితం చేయగల నేటి చిన్నారుల నిర్లక్ష్యం దేశానికే పెను శాపంగా మారుతుందని కోలుసుకోవాలి. బాలల దినోత్సవ వేదికగా పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా జరిగుతోంది. విద్యాలయాల్లో పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, ర్యాలీలు, వ్యాసరచన, ప్రసంగాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారుల భవిష్యత్తుకు పెద్దలు కంకనబద్దులు కావడం జరగాలి. బాల్యం ఓ అద్వితీయ భాగ్యం. బాల్య దశలో పిల్లల్ని స్వేచ్ఛగా కలలు కనినిద్దాం, వాటి సాకారానికి దోహదపడదాం. తోటలో మొక్కలు మన భారతావనిలో బాలలు. వారిని సుగంధానికి పువ్వులుగా వికసించడానికి కావలసిన పెట్టుబడిని పెట్టడం మన పౌరసమాజ కనీస బాధ్యత. రేపటి భారతానికి వారే అమూల్య వనరులు, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వగల పౌరులు. నేటి బాలల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం అందరూ కలిసి పిల్లల తలరాతను మార్చి భరతమాత సంతోషానికి కారణం అవుదాం, పిల్లల్ని పువ్వుల్లో పెట్టి పెంచుకుందాం, వారి స్వచ్ఛమైన చిరునవ్వుకు కారణం అవుదాం. చిన్నారుల భవితకు భరోసానిద్దాం.

# 'మధుమేహ రాజధాని'గా భారతం !



ప్రపంచ దేశాల్లో మధుమేహం లేదా డయాబెటిస్ అత్యధికంగా విస్తరించి ఉన్న దేశంగా భారత్ మరో చరిత్రను సృష్టించడంతో పాటు "ప్రపంచ మధుమేహ రాజధాని భారత్" అనే ప్రతికూల ఖ్యాతిని మూటగట్టుకుంటున్నది. "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 40 ఏండ్లు దాటిన ప్రతి 8 మంది వయోజనుల్లో ఒక్కరు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. డయాబెటిస్ రుగ్మత "ఓ నిశ్శబ్ద విధ్వంసం"గా రూపాంతరం చెందుతున్నది. భారత్‌లో అత్యధికంగా 100 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015 వివరాల ప్రకారం 60 శాతం మంది పిల్లల్లో షుగర్ లెవల్స్ సాధారణం కన్న అతిగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ రుగ్మత వల్ల మానవాళిపై అత్యంత సామాజిక ఆర్థిక భారం పడుతున్నది. భారత్‌లోని గోవా(26.4%), పుదుచ్చెరి(26.3%), కేరళ (25.5%) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా మధుమేహం ఉన్నట్లు తేలగా, యూపీలో అత్యల్పంగా 4.8 శాతం మాత్రమే ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందువల్లనే గోవా/కేరళ రాష్ట్రాలను "భారత మధుమేహ రాజధానులు"గా పిలుస్తున్నాం. కేవలం ఢిల్లీ మహానగరంలోనే 29.8 లక్షల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని విశ్లేషించబడిరది. దేశ మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు మూడవ వంతు పట్టణాల్లోనే ఉన్నారని, గ్రామీణుల్లో డయాబెటిస్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. మధుమేహ వ్యాధి వ్యాప్తి పెరగడం, ప్రమాదకరంగా మారడంతో దాని పట్ల ప్రజల్లో అవసర అవగాహనను కల్పించడానికి 1992 నుంచి ప్రతి ఏట 14 నవంబర్ రోజున "ప్రపంచ మధుమేహ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ మధుమేహ దినం-2024 థీమ్‌గా "అవరోధాలను దాటుదాం, అంతరాలను పూడ్చుదాం(బ్రేక్ బారియర్, బ్రిడ్జ్ గ్యాప్" అనే అంశాన్ని తీసుకున్నారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న "ఫ్రెడ్రిక్ బాంటింగ్" గౌరవార్థం వారి జన్మదినం సందర్భంగా 14 నవంబర్‌న ప్రపంచ డయాబెటిస్ దినం పాటిస్తున్నాం. మధుమేహ వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నియంత్రణ మార్గాలు, చికిత్స విధానాల పట్ల అవగాహన కలిగిస్తూ "మధుమేహ నిశ్శబ్ద విధ్వంసాన్ని" ఆపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. భారత్‌లో మధుమేహం కోరలు చాచడానికి ప్రధాన కారణాలుగా ఆర్థిక/పోషకాహార మార్పులు, స్థూలకాయం, అధిక కాలరీలు/కొవ్వులు/షుగర్స్ కలిగిన ఆహారాలను లొట్టలేసుంటూ తినడం, ఇన్సులిన్ నిరోధకత, శారీరక శ్రమ లోపించడం, సంపన్న జీవనశ్కెలిని కౌగిలించుకోవడం, అధిక పని భారం, మానసిక ఒత్తిడి పెరగడం, ఫాస్ట్/జంక్ ఫుడ్ తినడం, పొగ/ఆల్కహాల్ తాగడం లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. మధుమేహ భూతాన్ని తరమడానికి జీవనశ్కెలిలో సానుకూల మార్పులు చేసుకోవడం ప్రధానమైనది. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ కనీసం 30 నిమిషాలు చేయడం, పొగ/ఆల్కహాల్ తాగడాన్ని మానుకోవడం, గంటల తరబడి కూర్చొని నిశ్చల స్థితిలో పని చేయడాన్ని తప్పించడం, వైద్యుల సలహాలను తరుచుగా తీసుకోవడం, షుగర్ పరీక్షలను చేయించుకోవడం లాంటి మార్పులు చేసుకోవాలి.మధుమేహం మూడు రకాలుగా కనిపిస్తుంది. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గెస్టేషనల్ (గర్భిణి స్త్రీల్లో) డయాబెటిస్ అనే మూడు రకాల మధుమేహ వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. టైప్ 1 మధుమేహం చిన్నతనంలోనే రావచ్చు. దీనిని నిరోధించలేము. నియంత్రించగల టైప్ 2 డయాబెటిస్ వ్యాధి 40 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడ్డారని తెలుస్తున్నది. శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల కాకపోవడం లేదా అవసరానికి మించి షుగర్స్ తినడం వల్ల మధుమేహం ప్రారంభమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్, కాళ్లు చేతి భాగాల తొలగింపు, బిపీ, పుండ్లు మానకపోవడం, దాహంగా ఉండడం, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, బలహీనంగా ఉండడం, అలసట, మానసిక ఉద్రిక్తతలు, కంటి చూపు మందగించడం, నాడీమండలం ప్రభావితం కావడం, మూత్ర పిండాలు చేడు పోవడం, కంటి చూపుపై ప్రభావం పడడం, వినికిడి సమస్యలు ఉత్పన్నం కావడం, కాళ్ల ఇబ్బంది, అల్జీమర్స్ వ్యాధి రావడం, చర్మ/చిగుర్లలో ఇన్‌ఫెక్షన్స్ లాంటి తీవ్రమైన జబ్బులు లేదా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఒకసారి డయాబెటిస్ నిర్థారణ అయితే జీవితకాలం దానిని పెరగకుండా అదుపులో ఉండే విధంగా నియంత్రించుకోవడమే ఏకైక మార్గంగా తెలుస్తున్నది. ఇలాంటి జీవనశ్కెలి రుగ్మతలు దరికి చేరకుండా చూసుకోవడమే ఉత్తమం. చాప కింద నీరులా "సైలెంట్ కిల్లర్" రూపంలో ప్రపంచ మానవాళిని కుదిపేసేందుకు సిద్ధంగా ఉన్న మధుమేహాన్ని దగ్గరకు రాకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉందాం, డయాబెటిస్‌ను కట్టడి చేద్దాం.


# సాగునీటి వివక్షపై గళమెత్తిన విద్యాసాగర్



వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారు. నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదా లలో పని చేసిన ఆయన, టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్నుదన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరైపోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరిజ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. 'జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహానుభావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 - 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంత కాలం ఆనారోగ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగతులైనారు.

# కులగణన భవితకు మార్గం

దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసేదే కుల గణన. ఇది దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రభుత్వం 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసి పేదలను, వెనుకబడిన కులాలను వృద్ధి ప్రక్రియలతో మమేకం చేయాలి. కుల గణనను పేదరిక కోణం నుంచి చూడాలి. అప్పుడు ఎవరికీ ఏమీ అభ్యంతరం ఉండదు. కులగణన వలన అందరి అభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. నిరుపేద వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం సంపద, ఉద్యోగం, రాజకీయ అవకాశాల్లో వారి వాటా వారికి దక్కినప్పుడు దేశ అభివృద్ధి అందరిదీగా ఉంటుంది. అనేక గణాంక వివరాల ప్రకారం, కుల సంఘాల ప్రకారం దేశంలో 80% జనాభా ప్రభుత్వ రాయతీలతో అభివృద్ధికి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు ఘనంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం. నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. అందుకే కుల గణన తెలంగాణలోనే కాకుండా దేశమంతటా నిర్వహించడమే ఈ సమస్యకు పరిష్కారం. చక్రవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడు లాగా నేడు ప్రభుత్వాల గతి ఉంటోంది. ఇటు రాజ్యాంగం, అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల ఈ దుస్థితిని మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్న మన సమాజాన్ని సమ సమాజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేది ఎవరు? కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరుతాయి? 78 వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో ఏ కులం వారు ఏ మేరకు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందారు? అసలు అభివృద్ధిలో పాలుపంచుకున్నారా? లేదా అని తెలుసుకోవడం తక్షణావసరం. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. ఇంకా కొన్ని కులాలే సమాజాన్ని శాసిస్తు న్నాయన్న వాదన వాస్తవం అవునా కాదా తేల్చకపోతే సమాజం సంఘర్షణకు లోన్కె దేశం అస్తవ్యస్తమైపోయే ప్రమాదం ఉంది. దేశ ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే ఎస్సీ, ఎస్టీ జన గణన మాదిరిగానే మిగతా కులాల జనాభా లెక్కల సేకరణ కూడా జరగాల్సి ఉంది. దేశంలోని సుమారు 65 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారు. వీరికి నిరుద్యోగం చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడం ప్రధాన సమస్యలు దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే వాగ్దానం ఆసరాగా 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చింది కానీ అలా జరగలేదు. దేశంలో నిరుద్యోగం పరిష్కారానికి వృద్ధిరేటు పెంపుదలకు దారి ఏమిటో చర్చ ముమ్మరంగా కొనసాగుతూనే ఉంది. నేడు దేశంలో ఆర్థిక వృద్ధి కొందరిదిగానే ఉంది. అది అందరిదీ కావాలంటే కులగణన చేసి పేదలను గుర్తించి వారిని వృద్ధి ప్రక్రియలో మమేకం చేయాలి గాని ఉచితాలతో నోరు ఊరించే వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయకూడదు. కుల వ్యవస్థ వివక్ష వల్లే దేశంలో అసమానతలు ఉన్నాయి. అసమానతల వలన ప్రజల కొను గోలు శక్తి అత్యల్ప స్థాయిలో ఉంది. దీని వలన వృద్ధి ప్రక్రియ పురోగమనంలో లేదు. ఇది దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తుంది. అలాగే దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వృత్తి కులాల జనాభా ఎంతో, వారి స్థితిగతులు ఏమిటో జనాభాలో అత్యధికంగా ఉన్నా, అధికారంలో మాత్రం తమ వాటా దక్కకపోవడంలోని అంతరం ఏమిటో, ఈ దోపిడీ అంతు తేల్చాలంటే కులాల వారీగా సమగ్ర జనగణన సేకరణ అత్యంత ఆవశ్యంగా గుర్తించాలి. లేకపోతే ప్రభుత్వాలు అగ్ర వర్ణాల ప్రభుత్వాలుగా మిగిలిపోతాయి. ఏ కులం ప్రజలు తాము అభివృద్ధి చెందలేదని వాపోతున్నారో తెలుసుకుని చేయూతనివ్వాలి. అంతేగాని కులాల మధ్య చిచ్చు పెట్టే రిజర్వేషన్ రాజకీయాలతో రాజకీయ పదవులకు పాలకులు ఆశపడితే సమాజం సంఘర్షణకు లోన్కె శాంతిభద్రతలు లోపించి అభివృద్ధి కుంటుపడుతుంది. మానవ అభివృద్ధి అంటే అన్ని కులాల అభివృద్ధి ముఖ్యమే కదా. రాజ్యాంగ పదవులలో ఉన్నవారు కులాల పెద్దలుగా ఉండక సామాజిక పెద్దలుగా ఉండాలి. కుల రాజకీయాలు చేయకూడదు. కొన్ని కులాలను వెనుకబడిన తరగతులు చేర్చడం, మరలా తీసేయడం వల్ల వారు అధోగతి పాలయ్యారు. దేశంలో ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులు ఉన్నాయో తేలాలి. కొన్ని సర్వేల ప్రకారం మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గాలకు చెందిన ఒకే ఒక శాతం చేతిలో 40 శాతం పైగా సంపద ఉన్నది. ఇలాంటి అసమానతలు తొలగించాలంటే దేశ సంపద అందరికీ చెందాలంటే రిజర్వేషన్ పరిమితి 50% తొలగించి పేదలకు అందే విధంగా రిజర్వేషన్లు పెంచి తద్వారా దేశాభి వృద్ధిలో అందరూ పాలుపంచుకునే విధంగా ఉండాలి. లేనియెడల సాంఘిక సంఘర్షణకు దారితీస్తుంది. ప్రభుత్వాలు జాగ్రత్తగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ముందుగా నిరుపేదలు ఎవరో తేల్చాలి. ఇప్పటివరకు జరిగిన అభి వృద్ధిలో బాధితులు ఎవరో తేల్చాలి వారికి భవిష్యత్తు భరోసా కల్పించాలి. అదే దేశాభివృద్ధి అజెండాగా ఉండాలి. కులగణన లెక్కల సేకరణ కాకూడదు. సమ సమాజం వైపు దేశాన్ని నడిపించేదిగా కులగణన దోహదపడాలి. దేశ అభివృద్ధిలో ఎవరు పాలుపంచుకుంటున్నారో లేరో తెలిసేది కుల గణనలతోనే అని ఎప్పటినుంచో ఎందరో చెబుతుంటే ప్రభుత్వాలు తాత్సారం ఎందుకు చేస్తున్నాయి? దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు




అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనారు. అభివృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారు? ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాలవారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు చేపడితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు వీలవుతుంది. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చు పెడుతూ, మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తి చెప్పి కుల, జనగణ సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. కులం అనేది సామాజిక వర్గం అది వెనకబడిపోతే ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారం అందించి అభివృద్ధి పరచాలి.



# పెరుగును ఈ ఆహారాలతో తింటున్నారా!

పెరుగు అంటే చాలా మందికి ఇష్టం. భోజనం చేసేటప్పుడు చివర్లో పెరుగు లేకుండా పూర్తి చేయలేరు కొందరు. వేసవికాలంలో అయితే.. మరీ ఎక్కువగా పెరుగును తింటుంటారు. పెరుగు అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేసే ఒక రుచికరమైన పోషకమైన ఆహారం. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే.. ప్రోబయోటిక్ పెరుగు తినడం వల్ల పేగు ఆరోగ్యంగా ఉంటుంది. పెరుగు పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. మలబద్ధకం నయమవుతుంది. పెరుగు తింటే ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు దృఢంగా తయారవుతాయి. పెరుగులో లాక్టిక్ యాసిడ్ అనేది ఉంటుంది.. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి.. ఆరోగ్యంగా చేస్తుంది. అంతేకాకుండా.. ముఖంపై ఉన్న మొటిమలు, ముడతలను తొలగించడంలో పెరుగు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. పెరుగు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా.. బరువు అదుపులో ఉంటుంది. పెరుగులో తక్కువ కేలరీలు ఉంటాయి, ఇది చాలా సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. పెరుగు తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుత ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పెరుగులో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి బీపీని సాధారణీకరిస్తాయి. పెరుగును రోజూ తినడం వల్ల అమృతం వంటి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అయితే.. కొన్నిసార్లు తినేటప్పుడు పెరుగుతో పాటు ఇతర ఆహారాలను కలిపి తింటారు. అది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. పెరుగును కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తింటే ప్రమాదంగా మారే అవకాశం ఉంది.. ఇంతకీ ఆ ఆహార పదార్థాలేమిటో తెలుసుకుందాం. చాలా తరచుగా ప్రజలు పెరుగు రైతాను తయారు చేస్తారు. అందులో ఉల్లిపాయలు, టమోటాలు కూడా వేస్తారు. కానీ ఉల్లిపాయను పెరుగుతో అస్సలు తినకూడదు. ఉల్లిపాయను పెరుగుతో కలిపి తింటే జీర్ణక్రియ దెబ్బతింటుంది. పెరుగు-ఉల్లిపాయల కలయిక అసిడిటీ, వాంతులు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. పెరుగులో రుచి కోసం ఇతర ఆహారాలను తినాలనుకుంటే.. చక్కెర, బెల్లం, తేనె, ఎండుమిర్చి, గరం మసాలా కలిపి తినవచ్చు. పెరుగును మజ్జిగ చేసి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

## హార్లిక్స్ పొడి ఇంట్లోనే ఇలా తయారు చేసేయండి..



పాలు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు పాలు చాలా అవసరం. అయితే పాలు చూడగానే పిల్లలు తాగేందుకు ఇష్టపడరు. పిల్లలకు నచ్చేలా ఏదైనా తీపిగా ఉండే పౌడర్ ను అందులో కలిపితేనే తాగుతారు. మార్కెట్లో ఎన్నో రకాల ఎనర్జీ పౌడర్లు ఉన్నాయి. అందులో ఒకటి హార్లిక్స్. ఇది ఎక్కువ మంది పిల్లలకు నచ్చుతుంది. దీన్ని ఇంట్లోనే చాలా సులువుగా చేసేయచ్చు. ఈ హార్లిక్స్ పొడి పాల రుచిని పెంచడమే కాకుండా అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. అయితే బయట అమ్మే ఉత్పత్తుల కన్నా ఇంట్లోనే దీన్ని తయారు చేస్తే అన్ని రకాలుగా పిల్లలకు ఆరోగ్యమే. ఇందులో మనము ఆర్టిఫిషియల్ స్వీట్ నెర్ వాడకుండా తయారు చేయవచ్చు. మీరు ఇంట్లో పిల్లల కోసం రుచికరమైన ప్రొటీన్ పౌడర్ తయారు చేయడం మంచిది. దీన్ని తయారుచేయడం చాలా సులభం.ఇంట్లో ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ప్రొటీన్ అధికంగా ఉండే పౌడర్ తయారు చేయడానికి కొన్ని ఉత్పత్తులు అవసరం. ఒక కప్పు గోధుమలు, యాభై గ్రాముల బాదం, యాభై గ్రాముల వేరుశెనగ పలుకులు, యాభై గ్రాముల పాల పొడి, ఒక టీస్పూన్ యాలకుల పొడి, ఒక టీస్పూన్ కోకో పౌడర్ తీసుకోవాలి. హార్లిక్స్ పొడిని ఇంట్లోనే తయారు చేయడం చాలా ముఖ్యం. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్యాన్ని అందిస్తుంది. ముందుగా గోధుమలను శుభ్రంగా కడిగి ఒకటి రెండు రాత్రులు నానబెట్టాలి. గోధుమలు మెత్తగా అయ్యే వరకు నానబెట్టాలి. గోధుమల రెండు రోజుల పాటూ నానబెడితే నీటిని మధ్యమధ్యలో మారుస్తూ ఉండండి.ఆ తర్వాత గోధుమలు మెత్తగా అయ్యాక వాటిని మొలకెత్తించాలి. దీని కోసం గోధుమలను సన్నని వస్త్రంలో కట్టి ఉంచాలి. గోధుమలు ఒకటిన్నర రోజుల్లో మొలకెత్తడం ప్రారంభిస్తాయి. మొలకలు వచ్చాక, వాటిని బాగా ఆరనివ్వండి. మీరు వాటిని ఎండలో లేదా ఫ్యాన్ కింద ఆరబెట్టవచ్చు. గోధుమలలో తేమ లేకుండా చూసుకోవాలి. గోధుమలు బాగా ఎండిన తర్వాత స్టవ్ మీద కళాయి పెట్టి తక్కువ మంట మీద కాసేపు వేయించాలి. మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. ఇప్పుడు ఈ వేయించిన గోధుమలను మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దీన్ని వీలైనంత మెత్తగా గ్రైండ్ చేస్తే పాలలో బాగా కరుగుతుంది. ఈ పొడిని బాగా జల్లించాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి వేరుశెనగ పలుకులు, బాదం పప్పులను చిన్న మంట మీద వేయించాలి. వేరుశెనగలు వేయించిన తర్వాత పైన పొట్టును తీసేయాలి. ఇప్పుడు వాటిని బాగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు మిక్సీలో బాదం, పంచదార వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దాన్ని కూడా చల్లించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒకగిన్నెలో గోధుమపిండి, వేరుశెనగ పొడి, పాలపొడి మిశ్రమం వేసి కలుపుకోవాలి. దాన్ని ఒక కంటైనర్లో వేసి భద్రపరుచుకోవాలి. అంటే ఇంట్లో హెల్తీ హార్లిక్స్ పొడి తయారైపోయింది. ఇప్పుడు పాలల్లో ఈ పొడిని వేసి బాగా కలుపుకోవాలి. రుచి కోసం యాలకుల పొడిని కూడా వేసుకుని కలుపుకుంటే టేస్టీగా ఉంటుంది. పిల్లలకు చాక్లెట్ ఫ్లేవర్ ఎక్కువగా నచ్చితే కోకో పౌడర్ ను ఇందులో కలపవచ్చు. దీని వల్ల హోమ్ మేడ్ హార్లిక్స్ పొడి రుచి పెరుగుతుంది.

## మట్టికుండ వర్సెస్ గీజర్..!

### ఎలాంటి వేడినీరు శరీరానికి మేలు చేస్తుందంటే..



చలికాలం మొదలైంది.. వేడి నీటి వినియోగం కూడా పెరిగింది. గతంలో దాదాపు అందరూ కట్టెలు, బొగ్గుల పొయ్యి మీద వేడిచేసిన నీటిని స్నానాలు ఇతర పనులకు ఉపయోగించేవారు.కానీ ఇప్పుడు గ్యాస్, గీజర్ అందుబాటులోకి రావడంతో పొయ్యి వినియోగం మూలనడిరది. అయితే స్టవ్‌పై వేడిచేసిన నీరు శరీరానికి మంచిదా..? లేదా గ్యాస్‌పై వేడి చేసిన నీరు మంచిదా అనే సందేహం మీకు ఎప్పుడైనా వచ్చిందా..? అందుకే ఇప్పుడు మనం స్టవ్ హీటెడ్ వాటర్, గ్యాస్ గీజర్ హీటెడ్ వాటర్ మధ్య తేడాను తెలుసుకుందాం..ఇది మన ఆరోగ్యం, చర్మంపై కూడా ఎలాంటి ప్రభావం చూపుతుంది.? రెంటికి తేడా ఏంటంటే.. మట్టి పొయ్యిపై నీటిని ఒక ఏకరీతి ఉష్ణోగ్రతను నిర్వహించడానికి నెమ్మదిగా వేడి చేస్తారు. ఈ ప్రక్రియలో నీటి ఉష్ణోగ్రత పెద్దగా పెరగదు. దీని కారణంగా ఇది చర్మాని, ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. గ్యాస్ లేదా గీజర్‌లోని నీరు వేగంగా వేడెక్కుతుంది. దీని ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. నియంత్రించడం కష్టం. దీని వల్ల చర్మం సడెన్ వేడి నీళ్ల ప్రభావాన్ని భరించాల్సి ఉంటుంది. మట్టి పొయ్యిపై నీటిని వేడి చేయడం వల్ల మట్టి ఖనిజాలు వంటి సహజ మూలకాలు నీటిలో కనిపిస్తాయి. ఈ ఖనిజాలు నీటికి ప్రత్యేక లక్షణాలను అందిస్తాయి.. ఇది చర్మానికి ప్రయోజనకరంగా పనిచేస్తుంది. కానీ గ్యాస్, గీజర్లలో వేడి చేసిన నీటిలో సహజ మూలకాలు కనిపించవు. కాబట్టి దానిపై వేడిచేసిన వేడి నీరు ఎలాంటి మేలు చేయదు. శక్తి వనరులు, పర్యావరణంపై కూడా ప్రభావం ఉంటుంది. సాంప్రదాయ పద్ధతిలో కలప లేదా పేడను కాల్చడం ద్వారా నీటిని వేడి చేస్తారు. ఇది వాతావరణంలో పొగను ఎక్కువగా విడుదల ఏస్తుంది. ఇది పూర్తిగా సహజమైన ప్రక్రియ, సంప్రదాయ ఇంధన వనరులను ఉపయోగిస్తుంది. అదే గ్యాస్ గీజర్‌లో నీటిని వేడి చేయటం కోసం వాయువును ఉపయోగిస్తుంది. ఇది తక్కువ సమయంలో నీటిని వేడి చేస్తుంది. కానీ ఇది శక్తి వనరులను వినియోగిస్తుంది. పర్యావరణంపై ప్రభావం చూపుతుంది. మట్టి పొయ్యిలో వేడిచేసిన నీటిలో స్నానం చేయడం వల్ల శరీర అలసట తగ్గుతుంది. ఇది చర్మంలో తేమను నిలుపుతుందని కూడా నమ్ముతారు.

## బెండకాయను వీరు తినకూడదు..!



బెండకాయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. అంతేకాకుండా జీవక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటీస్ ఉన్న వారు ఎటువంటి భయం లేకుండా దీనిని తినవచ్చు. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా పనిచేస్తుంది. ఇందులో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇవి మాత్రమే కాదు బెండకాయను తినడం వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ బెండకాయ కొందరి ఆరోగ్యానికి మంచిది కాదు. వారు పొరపాటున కూడా దీనిని తినకూడదు. ఇందులో లెక్టిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది కొంతమందికి అలెర్జీని కలిగిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు: జీర్ణ సమస్యలు ఉన్న వారు ఈ బెండకాయను తినకపోవడమే మంచిది. మలబద్ధకం, చిరాకు, కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు దీనిని తినకూడదు. ఒకవేళ తిన్నట్లైతే ఈ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. అలెర్జీ: అలెర్జీ ఉన్నవారు బెండకాయను తస్సలు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ దీనిని తిన్నట్లైతే దురద, బొబ్బలు, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి.

**డయాబెటీస్:** డయాబెటీస్ ఉన్న వారికి బెండకాయ మంచి ప్రయోజనాలను కలిగిస్తుంది. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కానీ, డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడానికి మందులు వాడుతున్న వారు మాత్రం దీనిని అస్సలు తినకూడదు. ఒకవేళ తినాలని అనుకుంటే వైద్యుడిని సంప్రదించండి.

**కిడ్నీ సమస్య:** బెండకాయను కొంతమంది పచ్చిగా తినడానికి ఇష్టపడుతుంటారు. కానీ, కిడ్నీ సమస్యలు, జలుబు ఉన్నవారు బెండకాయ తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో కాల్షియం ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలను పెంచుతుంది. బెండకాయలో విటమిన్-ఎ, విటమిన్-సి, ఫోలెట్, విటమిన్-కె, మెగ్నీషియం, విటమిన్-బి6 లు పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గడంలోనూ ఇది సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, కణాలను దెబ్బ తీసే ఫ్రీరాడికల్స్ నుంచి కాపాడుతాయి.



## బిస్కెట్లను ఎక్కువగా తింటున్నారా?

బిస్కెట్లను పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఇష్టపడి తింటుంటారు. ఇటీవల కాలంలో చాలా మంది బిస్కెట్లను అధికంగా తింటున్నారు. ఇందులో రకరకాల బిస్కెట్లను స్నాక్ ఐటమ్‌గా ఎక్కువగా తింటుంటారు. అయితే, వీటిని ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఇందులో చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్, ప్రాసెస్డ్ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యపరమైన సమస్యలక కారణం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రుచితో పాటు కొంత కడుపు నిండడానికి ఉపయోగపడిన్నపటికీ.. కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలిక సమస్యలకు కారణం అవుతాయి. కొన్ని రకాల బిస్కెట్లలో అధిక కొవ్వు ఉంటుంది. అంతేకాకుండా ఇందులో ఉండే చక్కెర, రక్తంలోని చక్కెర స్థాయిని పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది ఒక రకమైన ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్. ఇటువంటి వాటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ కంటెంట్ పెరుగుతుంది. ఇది గుండె సంబంధ వ్యాధులకు కారణం కావచ్చు. మరికొన్ని రకాల బిస్కెట్లలో పిండి, పంచదారతో పాటు ఇతర పదార్థాలు ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే చర్మంపై చిరాకు, అలర్జీ వంటివి వచ్చే అవకాశం ఉంది. వీటిలో పోషకాలు ఉన్నప్పటికీ వాటిని రెగ్యులర్‌గా తింటే, శరీరానికి అవసరమైన ఇతర పోషకాల కొరత ఏర్పడి, పోషకాహారంలో అసమతుల్యత ఏర్పడుతుంది.

## చలికాలంలో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే?



క్యారెట్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసి తాగడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. దీనివల్ల సగం అనారోగ్య సమస్యలు దరిచేరవు. అనేక ఇన్ఫెక్షన్లు రాకుండా విటమిన్ సి కాపాడుతుంది. ముఖ్యంగా ఉదయం సమయంలో రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అలసట లేకుండా యాక్టివ్‌గా ఉంటారు. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్, వ్యర్థాలను తొలగించడంలో కూడా క్యారెజ్ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణ సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇందులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే ఎలాంటి కంటి సమస్యలు రాకుండా కూడా చేస్తుంది. క్యారెట్‌లో బీటా - కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మన మానవ శరీరం విటమిన్- ఎ కిందకు మార్చుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. క్యారెట్‌లో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. శీతాకాలంలో ఎక్కువగా వేధించే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే.. ఆరోగ్యంగా ఉంటారు.క్యారెట్‌లో ఉండే పోషకాలు చర్మ సౌందర్యాన్ని పెంచడంలో బాగా ఉపయోగపడతాయి. రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇవి చర్మం నేచురల్‌గా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి.

## ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ తింటే అంతే సంగతులు..!



పైనాపిల్ పండు తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే పైనాపిల్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొందరికి పైనాపిల్ అనారోగ్య సమస్యలు కూడా తెచ్చి పెడుతుంది. పైనాపిల్ పండులో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయి. చాలా మంది ఈ పండులో ఉన్న తీపి మరియు పుల్లని రుచిని ఇష్టపడతారు. అలాగే, ఇది విటమిన్ సి ఖనిజాల యొక్క అద్భుతమైన మూలంగా పరిగణిస్తారు. పైనాపిల్‌లోని బ్రోమెలైన్ ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. పైనాపిల్ పండులో విటమిన్ బి6, ఫోలేట్, మాంగనీస్, కాపర్, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉన్నాయని, ఈ పండును తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే.. పైనాపిల్ తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొంత మంది మాత్రం దానికి దూరంగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. పైనాపిల్‌లో సహజ చక్కెరలు మరియు కేలరీలు అధికంగా ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తీసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణిస్తుంది. పైనాపిల్ తీసుకోవడం వల్ల కడుపులో అల్సర్ లేదా ఎసిడిటీ సమస్యలు ఉన్నవారికి సమస్యలు వస్తాయి. పైనాపిల్ తీసుకోవడం ద్వారా వారి సమస్యలు తీవ్రమవుతాయి. ముఖ్యంగా రాత్రి పూట పైనాపిల్ తినడం మంచిది కాదు. రోజుకు విటమిన్ సి గరిష్ట పరిమితి 200 మి.గ్రా. కిడ్నీ సమస్యలు ఉన్నవారికి విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం హానికరం. కాబట్టి కిడ్నీలు పాడవకుండా కాపాడుకోవాలంటే మితంగా తీసుకోవడం మంచిది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
BUSINESS బిజినెస్



# గోల్డ్ లవర్స్‌కి గోల్డెన్ న్యూస్.. ఒక్క రోజులోనే భారీగా తగ్గిన ధర

డోనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్ బంగారంపై గట్టిగానే పడిరది. అమెరికా ఎన్నికల్లో ట్రంప్ భారీ విజయంతో గెలిచిన నాటి నుంచి బంగారం ఏకంగా రూ. 4,140 మేరకు తగ్గింది. గత రెండు రోజుల్లోనే గోల్డ్ రేట్ రూ. 2 వేల వరకు తగ్గడం గమనార్హం. ఈ ధరల తగ్గుముఖం మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని బిజినెస్ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకానొక దిశలో బంగారం ధర రూ. 60 వేలు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. ఇక మంగళవారంతో పోలిస్తే ఇవాళ నమోద్కెన గోల్డ్ రేట్స్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్ నుంచి నెగిటివ్ సంకేతాలు, అంతర్జాతీయంగా బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. దేశ రాజధాని ఢల్లీలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ70,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.77,430 దగ్గర కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబ్కెలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. ఇక కోల్‌కతాలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. చెన్న్కెలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నం లోనూ ఇదే ధర కొనసాగుతోంది. వెండి ధరలు కూడా గత రెండు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి.

# ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి




ఆన్‌లైన్ షాపింగ్ క్రేజ్ చాలా పెరిగింది. భారతదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు షాపింగ్ కోసం ఆన్‌ల్కెన్ వెబ్‌సైట్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ పెరుగుతున్న ప్రజాదరణతో స్కామర్ల ద్వారా మోసం చేసే మార్గాలు కూడా పెరిగాయి. ఇప్పుడు రకరకాల పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం హెచ్చరిక జారీ! పండగల సందర్భంగా ఆన్‌ల్కెన్ షాపింగ్ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది చూసి ప్రభుత్వం అనేక హెచ్చరికలు కూడా చేసింది. ప్రభుత్వం కూడా మోసాల బారిన పడకుండా అనేక చర్యలు చేపడుతోంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ హ్యాండిల్ ట్వీట్ చేసింది. ఆన్‌ల్కెన్ షాపింగ్ ద్వారా మోసాన్ని ఎలా నివారించవచ్చో వివరించింది. చాలా సార్లు స్కామర్లు పేరు స్పెల్లింగ్‌ని మార్చడం ద్వారా ప్రజలను మోసం చేస్తారు. ఆ స్పెల్లింగ్‌లను సరిగ్గా చెక్ చేసుకోండి. యూఆర్‌ఎల్‌లో ఒక అక్షరం మార్చి మోసాలకు పాల్పడుతుంటారు. చెల్లింపు కోసం సురక్షితమైన గేట్‌వేని ఎంచుకోండి - చెల్లింపు చేయడానికి ఎల్లప్పుడూ సురక్షిత గేట్‌వే అంటే సురక్షిత మార్గాలను ఉపయోగించండి. చాలా సార్లు స్కామర్‌లు డిస్కౌంట్‌లు, మరియు ఆఫర్‌ల పేరుతో ఇతర చెల్లింపు ఎంపికలతో ప్రజలను ఆకర్షిస్తారు. దీన్ని నివారించండి, ఎల్లప్పుడూ ప్రామాణికమైన క్రెడిట్, డెబిట్ కార్డ్ ద్వారా సురక్షిత చెల్లింపు గేట్‌వేని ఉపయోగించండి. కస్టమర్ కేర్ నంబర్‌ను చెక్ చేయండి- షాపింగ్ చేయడానికి ముందు, విక్రేత గురించిన సమాచారం వ్రాయబడిరదో లేదో తనిఖీ చేయండి. చాలా సార్లు మోసగాళ్లు తప్పుడు సమాచారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. అందువల్ల ఎల్లప్పుడూ విక్రేత సమాచారాన్ని ధృవీకరించండి.

# జనరిక్ షాపులతో లాభాల పంట..




ఎక్కడ్కెనా లాభదాయకంగా జరిగే వ్యాపారాలు కొన్ని ఉంటాయి. వాటిలో మెడికల్ షాపు ఒకటి. అందులోనూ జనరిక్ మెడికల్ షాపులకు ప్రజల ఆదరణ చాలా బాగుంటుంది. సాధరణ దుకాణాలతో పోల్చితే ఇక్కడ మెడిసిన్ ధరలు చాలా తక్కువగా ఉంటాయి.అందుకే ప్రజలు జనరిక్ మెడికల్ షాపులను వెతు?క్కుంటూ వస్తారు. ఈ నేపథ్యంలో జనరిక్ మెడిసిన్ వ్యాపారం చేయాలనుకునే వారికి దవా ఇండియా మంచి అవకాశం కల్పిస్తోంది. దవా ఇండియా జనరిక్ ఫార్మసీ కంపెనీని దేశంలో 2017లో ప్రారంభించారు. జనరిక్ ఔషధాలు, ఆరోగ్య సంబంధ వాటిని ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది.ఈ కంపెనీ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి ఆదరణ ఉంది. దవా ఇండియా తన స్టోర్లను దేశ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. దానిలో భాగంగా ఫ్రాంచ్కెజీలను అత్యంత తక్కువ ధరలకే కేటాయిస్తోంది. జనరిక్ వ్యాపారం పై ఆసక్తి ఉన్నవారికి ఇది మంచి అవకాశం. ఈ కంపెనీకి ఇప్పటికే దేశంలో 1261 కంటే ఎక్కువ స్టోర్లు ఉన్నాయి. జనరిక్ ఔషధాలు, ఆరోగ్యం, ఓటీసీ, సౌందర్య సాధనాలు, న్యూట్రాస్యూటికల్స్, ప్రొటీన్ సప్లిమెంట్స్, ఆయుర్వేద ఉత్పత్తుల విభాగంలో దవా ఇండియా సేవలు అందిస్తోంది. ముఖ్యంగా జనరిక్ మెడిసిన్‌ను అత్యంత తక్కువ ధరకు అందించడం దీని ప్రధాన లక్ష్యం. మిగిలిన వాటితో పోల్చితే దవా ఇండియా ఫ్రాంచ్కెజీలలో జనరిక్ మందుల ధరలు చాలా తక్కువగా ఉంటాయి. ధర తక్కువగా ఉంటే ప్రజల ఆదరణ బాగుంటుంది. దవా ఇండియా ఫ్రాంచ్కెజీ తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఈ కంపెనీ నుంచి దాదాపు 3 వేలకు పైగా ఉత్పత్తులు విడుదలవుతున్నాయి. తద్వారా కస్టమర్ల ఆదరణ పెరిగి అమ్మకాలు, లాభాలు బాగుంటాయి. ఫ్రాంచ్కెజీ తీసుకున్న వారికి కంపెనీ అధిక లాభాల మార్జిన్ అందిస్తోంది. దాదాపు 25 శాతం తగ్గింపుతో పాటు కొన్నిసార్లు 10 శాతం అదనపు లాభం కూడా ఇస్తోంది.

# ట్రంప్ విజయంతో బిట్ కాయిన్ పరుగులు.. ఆల్ టైమ్ రికార్డు స్థాయికి ధర



బిట్ కాయిన్ అంటే 2009లో ప్రారంభమైన క్రిప్టో కరెన్సీ. దీన్ని ఎవరు కనిపెట్టారో తెలియదు. ఈ కరెన్సీ ద్వారా మధ్యవర్తులు లేకుండా లావాదేవీలు జరుగుతాయి. బిట్ కాయిన్ ధర 2017లో వేలల్లోకి దూసుకువెల్లింది. మొబ్కెల్ యాప్ లు, కంప్యూటర్లను ఉపయోగించి ఒకరికొకరు బిట్ కాయిన్లను పంపుకోవచ్చు. ప్రస్తుతం నగదును పంపుతున్న విధానంలోనే ఇది కూడా ఉంటుంది. బిట్ కాయిన్లు ఏ దేశానికి సంబంధించినవి కావు. వాటిపై ఎటువంటి నియంత్రణ ఉండదు. అంతర్జాతీయ చెల్లింపులు సులభంగా, చౌకగా జరుగుతాయి. వర్చువల్ కరెన్సీ అయిన దీనిపై ఎటువంటి ట్యాక్స్ ఉండదు. ఇవి 21 మిలియన్లు మాత్రమే ఉండాలని పరిమితి ఉంది. 2016 నాటికి 16.4 మిలియన్లు ఉనికిలో ఉన్నట్టు సమాచారం. కొందరు బిట్ కాయిన్లను కొనుగోలు చేయడాన్ని పెట్టుబడిగా కూడా భావిస్తారు. దీన్ని క్రిప్టో కరెన్సీ అని కూడా అంటారు. ట్రంప్ విజయంతో బిట్ కాయిన్, ఇతర డిజిటల్ కరెన్సీ లు ముందుకు దూసుకుపోతాయని క్రిప్టో పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన ఒక కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ క్రిప్టో కరెన్సీ భవిష్యత్తును నిర్దేశిస్తుందని వ్యాఖ్యానించారు. ఆయన మద్దతుదారులలో ఒకరైన ప్రపంచ కుబేరుడు ఎలోన్ మాస్క్ కూడా క్రిప్టో కరెన్సీకి మద్దతు తెలుపుతున్నారు. డోనాల్డ్ ట్రంప్ మొదట్లో బిట్ కాయిన్ పై అనేక సందేహాలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత తన ఆలోచనను మార్చుకుని దానికి మద్దతు తెలిపారు. ట్రంప్, అతడి పిల్లలు సెప్టెంబర్ లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్సియల్ అనే కొత్త క్రిప్టో వ్యాపారాన్ని ప్రారంభించారు. దానిపై ట్రంప్ మాట్లాడుతూ క్రిప్టో పరిశ్రమ ప్రస్తుతం చిన్నగానే ఉన్నా భవిష్యత్తులో విస్తరిస్తుందని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బిట్ కాయిన్ విపరీతంగా లాభపడిరది. దాదాపు 30 శాతం దాని ధర పెరిగింది. యూఎస్ ఎన్నికల ఫలితాల నుంచి వారం రోజులో బిట్ కాయిన్ ట్రేడిరగ్ వ్యాల్యూమ్ 350 శాతం పెరగడం విశేషం.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల మధ్య మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపర్లు క్రమంగా తమ నిధులను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఆటో స్టాక్‌ల ఫలితాలు నిరాశాజనకంగా ఉండటం.. సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 160 పాయింట్లు తగ్గి 78,515 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 85 పాయింట్లు తగ్గి 23,798 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.40 వద్ద ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎంఅండ్‌ఎం, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, నెస్లే ఇండియా, సన్ ఫార్మా, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎన్టీపీసీ, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బీఐ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.16 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,614.80 డాలర్ల వద్ద ఉంది. అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్‌ఎక్స్ 0.88శాతం, జపాన్ నిక్కీ 1.07శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.71శాతం నష్టంతో కొనసాగుతున్నాయి.



# ఫోన్‌లోని యాప్‌లతో ఇంత ప్రమాదమా..?



అనేక ప్రయోజనాలు ఉన్న స్మార్ట్ ఫోన్ తో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా మన వ్యక్తిగత సమాచారం తస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా ఈ సమస్య తప్పదు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం. స్మార్ట్ ఫోన్‌ను మనం మెలకువగా ఉన్నంత సేపూ వినియోగిస్తు?స్తాం. ఏ అర్ధరాత్రి సమయానికి నిద్ర పోతాం. ఆ సమయంలో ఫోన్‌కు రెస్ట్ ఇచ్చామని భావిస్తాం. అయితే మీ ఫోన్ అస్సలు నిద్రపోకుండా ఉంటే అవకాశం ఉంది. మీకు తెలియకుండా రహస్యంగా పనిచేస్తూ ఉండవచ్చు. మీ అనుమతి లేకుండా సమాచారం, వ్యక్తిగత వివరాలను వేరొకరి పంపే పని చేస్తూ ఉండవచ్చు. సాధారణంగా స్మార్ట్ ఫోన్ లో అనేక యాప్‌లు ఉంటాయి. వాటిని ఉపయోగించి వివిధ పనులు చేసుకుంటూ ఉంటాం. ఆర్థిక లావాదేవీలు, టిక్కెట్ల బుక్కింగ్, వినోదం, సంగీతం.. ఇలా అనేక రకాల యాప్ లను వినియోగిస్తాం. అయితే చాలా యాప్ లు ఫోన్ బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూనే ఉంటాయి. మీరు పడుకున్నా సరే అవి పనిచేస్తూనే ఉంటాయి. మీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్టోర్ చేస్తాయి. మీ లొకేషన్ ట్రాకింగ్, మెసేజ్‌ల రీడిరగ్, కాల్ లాగ్ యాక్సెస్ చేస్తూ ఉంటాయి. ఫోన్‌లో వివిధ యాప్ లను ఇన్ స్టాల్ చేసేటప్పుడు కొన్ని అనుమతులు అడుగుతారు. వాటిని మనం గుడ్డిగా ఓకే చేస్తాం. వాటిలో కెమెరా ఉపయోగించడానికి, మైక్రో ఫోన్ ఉపయోగించడానికి, కాంటాక్ట్స్ యాక్సెస్ చేయడానికి అనుమతులు కోరతారు. ఆ యాప్ ను తొందరగా ఇన్ స్టాల్ చేయాలనే కంగారులో అన్నింటికీ ఓకే చెప్పుకుంటూ వెళ్లిపోతాం. అదే అందరూ చేసే ముఖ్యమైన తప్పు. ఇలా అనుమతులు ఇవ్వడం వల్లనే మన డేటా అంతా తస్కరణకు గురవుతుంది. కొన్ని యాప్ లు మన అనుమతులను దుర్వినియోగం చేస్తాయి. ఈ సమస్య నుంచి బయటపడటానికి అప్రమత్తంగా వ్యవహరించాలి. ఏద్కెనా యాప్‌కు అనుమతి ఇచ్చేముందు జాగ్రత్తగా చదవాలి. మీరు ఉపయోగించని యాప్‌లను అన్ ఇన్‌స్టాల్ చేయాలి.




# మూడో టీ20లో టీమ్ఇండియా విజయం


**దక్షిణాఫ్రికాపై 11 పరుగుల తేడాతో విజయం**
**తిలక్ వర్మ సూపర్ సెంచరీ**

**సెంచూరియన్:** ఉత్కంఠ పోరులో భారత్‌దే విజయం. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20లో టీమ్ఇండియా 11 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. తిలక్ వర్మ (107: 56 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (50: 25 బంతుల్లో 5 సిక్స్‌లు, 3 ఫోర్లు) విశ్వరూపం చూపిన వేళ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసింది. మార్కో యాన్సెన్ (54బీ 16 బంతుల్లో 5 సిక్స్‌లు, 4 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (41బీ 22 బంతుల్లో 4 సిక్స్‌లు, ఒక ఫోర్) దంచికొట్టారు. ఆ జట్టుకు చివరి ఓవర్లో 25 పరుగులు అవసరం కాగా 13 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, వరుణ్ చక్రవర్తి 2, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో భారత్ 2-1 తేడాతో సిరీస్‌లో ముందంజ వేసింది. నాలుగో (చివరి) టీ20 శుక్రవారం జొహన్నెస్‌బర్గ్ వేదికగా జరగనుంది.




## భారత్ వరుసగా రెండో విజయం
# దక్షిణ కొరియాపై గెలుపు

మహిళల హాకీ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుసగా రెండో విజయాన్ని సాధించింది. టోర్నీలో తమ రెండో మ్యాచ్‌లో 3-2తో దక్షిణ కొరియాను ఓడిరచింది. ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో దక్షిణ కొరియాకు తొలి ఓటమి.టోర్నమెంట్‌లో తన మొదటి మ్యాచ్‌ను జపాన్‌తో 2-2 డ్రాగా ముగిసింది. బీహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున సంగీత కుమారి 3వ నిమిషంలో ఒక గోల్ చేసింది. దీపిక రెండు గోల్స్ 4వ నిమిషం, 56వ నిమిషంలో సాధించింది. ఈ మ్యాచ్‌లో దీపిక పెనాల్టీ స్ట్రోక్‌తో రెండో గోల్ చేసి భారత్‌ను మ్యాచ్‌లో ముందంజలో ఉంచింది. దక్షిణ కొరియా తరఫున యూరి లీ 34వ నిమిషంలో గోల్ చేయగా, 39వ నిమిషంలో చియోన్ యున్బీ పెనాల్టీ స్ట్రోక్ గోల్స్ చేసింది. హాఫ్ టైమ్ వరకు మ్యాచ్ స్కోరు 2-0తో భారత్‌కు అనుకూలంగా ఉంది. కాగా.. భారత్ వర్సెస్ సౌత్ కొరియా మ్యాచ్ సాయంత్రం 4:45 గంటలకు ప్రారంభమైంది. భారత్ వర్సెస్ సౌత్ కొరియా మ్యాచ్‌కు ముందు చైనా టోర్నీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. చైనా 5-0తో మలేషియాను చిత్తు చేసింది. చైనా కేవలం 2 మ్యాచ్‌ల్లోనే 20 గోల్స్ చేసింది. మలేషియాపై భారత్ 4-0 తేడాతో టోర్నీని విజయంతో ప్రారంభించింది. సలీమా టెటె నేతృత్వంలోని భారత జట్టు మొదటి, మూడు, నాలుగో క్వార్టర్లలో గోల్స్ చేసింది. భారత్ తరఫున సంగీత కుమారి రెండు గోల్స్ చేయగా, ప్రీతి దుబే, ఉదిత చెరో గోల్ చేశారు.




## ఛాంపియన్ ప్లేయర్‌పై కన్నేసిన రికీ పాంటింగ్, ప్రీతిజింటా

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 కోసం రిటెన్షన్ పేర్లు వెల్లడైన సంగతి తెలిసిందే. కేవలం ఇద్దరినే రిటైన్ చేసుకున్న పంజాబ్ కింగ్స్.. అత్యధిక పర్స్‌తో మెగా వేలంలోకి అడుగుపెట్టబోతోంది. అయితే, పంజాబ్ కింగ్స్ మెగా వేలంలో శ్రేయాస్ అయ్యర్‌పై కన్నేసినట్టు తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, పంజాబ్ కింగ్స్ కొత్త ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కెప్టెన్‌గా చేయాలని కోరుకుంటున్నాడు. రికీ పాంటింగ్, శ్రేయాస్ అయ్యర్ ఇంతకు ముందు కూడా కలిసి పనిచేశారు. ఆ సమయంలో అయ్యర్ ఢల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా, రికీ పాంటింగ్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఉన్నారు. అయ్యర్ 2019 సంవత్సరంలో జట్టుకు కెప్టెన్ అయ్యాడు. అతను 2021 వరకు ఈ పాత్రను పోషించాడు. 2020 సంవత్సరంలో, అతను తన కెప్టెన్సీలో ఢల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లడంలో కూడా విజయం సాధించాడు. కానీ, 2021 సంవత్సరం తర్వాత, ఢల్లీ అయ్యర్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించింది. అతని స్థానంలో రిషబ్ పంత్‌కు జట్టు కెప్టెన్సీ ఇచ్చింది. దీని తర్వాత, అయ్యర్ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. అతని కెప్టెన్సీలో గత సీజన్‌లో, ఖఖ%=% మూడవసారి %×%రీరీ ఛాంపియన్‌గా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన కెప్టెన్సీ లక్షణాలు కలిగి ఉన్నాడు. ఈ ఆటగాడు ముంబైకి కెప్టెన్‌గా ఉన్నాడు. అతని కెప్టెన్సీలో ఛాంపియన్‌గా చేశాడు. జట్టు తన ఛాంపియన్ కెప్టెన్‌ను విడుదల చేస్తుందా అనేది ప్రశ్న. ఎందుకంటే ఇదే జరిగితే పంజాబ్ కింగ్స్ ఖచ్చితంగా అయ్యర్‌ను తమ జట్టులోకి తీసుకోవాలని కోరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ జట్టు ఎప్పుడూ ఐపీఎల్‌ను గెలవలేదు. ప్రీతి జింటా జట్టుకు మంచి కెప్టెన్ కావాలి. గత సీజన్‌లో, శిఖర్ ధావన్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. మిడిల్ సీజన్‌లో జితేష్ శర్మ ఈ బాధ్యతను స్వీకరించాడు. అయితే, ఈసారి పంజాబ్ కింగ్స్‌కు పూర్తి సమయం కెప్టెన్ కావాల్సి ఉంది.

# చరిత్రను తిరగరాసిన రోజు..
## రోహిత్ రికార్డు దరిదాపుల్లోకి కూడా ఎవరూ రాలే!



'రోహిత్ శర్మ' పేరు చెప్పగానే ప్రతి క్రికెట్ అభిమానికి అతడి భారీ హిట్టింగే గుర్తుకొస్తుంది. భారీ సిక్సులు బాదే రోహిత్‌కు 'హిట్‌మ్యాన్' అనే ట్యాగ్ ఉంది. రోహిత్ తన దూకుడైన బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా వన్డే క్రికెట్‌లో అసాధారణమైన రికార్డులను తన పేరిట నమోదు చేశాడు. ఓ అరుదైన రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. అదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేయడం ఎవరి వల్ల కాలేదు. సయీద్ అన్వర్, చార్లెస్ కోవెంట్రీలు 194 రన్స్ వద్ద ఆగిపోయారు. 2010లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ డబుల్ సెంచరీ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. 2011లో వీరేంద్ర సెహ్వాగ్ డబుల్ కొట్టాడు. 2013లో ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ మొదటి ద్విశతకం (209) చేశాడు. 2014లో శ్రీలంకపై 264 పరుగులను సాధించాడు. శ్రీలంకపైనే 2017లో 208 పరుగులతో అజేయంగా నిలిచి.. మూడో ద్విశతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటికీ వన్డేల్లో రోహిత్ పేరిటే అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఉంది. కివీస్ మాజీ ఆటగాడు మార్టిన్ గప్టిల్ 2015లో వెస్టిండీస్ జట్టుపై 234 పరుగులు చేసినా.. రోహిత్ రికార్డును మాత్రం అందుకోలేకపోయాడు. వన్డేల్లో ఇప్పటివరకు 12 డబుల్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో ఐదుగురు భారత బ్యాటర్లు ఉండడం విశేషం. 2014లో భారత పర్యటనకు శ్రీలంక వచ్చింది. ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ 5-0 తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో రోహిత్ శర్మ చెలరేగాడు. 173 బంతుల్లో 33 ఫోర్లు, 9 సిక్స్‌లతో ఏకంగా 264 రన్స్ చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన హిట్‌మ్యాన్.. చివరి బంతికి ఔటై పెవిలియన్‌కు చేరాడు. రోహిత్ బాదుడుతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 5 వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. ఛేదనలో శ్రీలంక 251 పరుగులకు ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు రోహిత్‌ను వరించింది. హిట్‌మ్యాన్‌కు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రూ.2,64,000 చెక్ అందించింది.




# కేకేఆర్ కీలక నిర్ణయం..
## కెప్టెన్‌గా టీమిండియా నయా సంచలనం!

ఐపీఎల్ 2025 మెగా వేలంకు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. టీమిండియా నయా సంచలనం రింకూ సింగ్‌ను టాప్ ప్లేయర్‌గా రూ.13 కోట్లకు అట్టిపెట్టుకుంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, ఆల్‌రౌండర్ సునీల్ నరైన్, డేంజరస్ హిట్టర్ ఆండ్రీ రసెల్‌లను రూ.12 కోట్లకు రిటైన్ చేసుకుంది. భారత ప్లేయర్స్ హర్షిత్ రాణా, రమణ్‌దీప్ సింగ్‌లను రూ.4 కోట్లుకు అట్టిపెట్టుకుంది. కేకేఆర్ రూ.63 కోట్లతో వేలంలోకి వెళ్లనుంది. 2024 ఐపీఎల్ టైటిల్ అందించిన శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ వేలంలోకి వదిలేసిన విషయం తెలిసిందే. కేకేఆర్ రిటెన్షన్‌కు శ్రేయస్ ఒప్పుకోలేదని సమాచారం. ఢల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ సూచనలతోనే కోల్‌కతాను వీడినట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్ స్థానంలో మరోసారి ఢల్లీకి శ్రేయస్ సారథిగా వ్యవహరించనున్నాడని ప్రచారం జరుగుతోంది.

# భారత్ పాక్ మ్యాచ్ రద్దైతే.. ఎవరికి నష్టం?




భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతుంది. పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025పై భారత్ అభ్యంతరం చెబుతుంది. పాక్ వెళ్లేందుకు టీమ్ ఇండియా నిరాకరించింది. దీనిపై స్పందించిన పాకిస్థాన్ హైబ్రిడ్ మోడ్ కు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం 8 జట్లతో జరిగే ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్ రెండూ లేకుండానే ఆడనున్నట్టు తెలుస్తోంది. దీని వల్ల టోర్నీలో పస ఉండదని చెప్పవచ్చు. ఎలిమినేట్ అయిన జట్టు కూడా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్. అతిపెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. గత కొన్నేళ్లుగా భారత్-పాకిస్థాన్ మధ్య వివాదం నడుస్తోంది, దీని కారణంగా గత 12-13 ఏళ్లుగా ఇరు జట్లు ఏ ద్వైపాక్షిక సిరీస్‌లో పాల్గొనలేదు. అయినప్పటికీ, భారత్ పాకిస్తాన్ ప్రపంచ కప్, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో పోటీ పడుతున్నాయి. ఇది ఇరు దేశాల అభిమానులకు ఎంతోగాను ఉత్సాహాన్ని ఇస్తుంది.భారతదేశం, పాకిస్తాన్ మధ్య ప్రపంచ కప్ లేదా మరేదైనా టోర్నమెంట్ మ్యాచ్ అంటే ఇరు దేశాల అభిమానులు ఎగిరి గంతేస్తారు. అలాగే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కు ఐసీసీ కూడా బాగానే డబ్బును సంపాదిస్తుంది. ప్రసార ఒప్పందాల నుండి అత్యధికంగా సంపాదిస్తుంది. ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌లో అడ్వర్టైజ్‌మెంట్ స్లాట్‌ల ధర అత్యధికంగా ఉంటుంది. ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లో స్లాట్ సెకనుకు రూ.4 లక్షలు పలికింది. మొత్తం టోర్నీలో ఏ మ్యాచ్‌లోనూ ఇంత అత్యధిక ధర పలకపోవడం గమనార్హం. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను టీవీల్లో 17.3 కోట్ల మంది వీక్షించగా, 22.5 కోట్లు మంది డిజిటల్ వీక్షకులు ఉన్నారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ప్రాముఖ్యత ఏమిటో చెప్పడానికి ఇది ఒక్కటి చాలు. సహజంగానే ఇది బ్రాడ్‌కాస్టర్‌కు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఇప్పుడు భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే, అది ప్రసారకర్తపై ప్రభావం చూపుతుంది.

# అందరికంటే ముందొచ్చాడు..
## కానీ ప్రాక్టిస్ మ్యాచ్లో కనిపించలేదు?




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఇంకా ప్రారంభమే కాలేదు.. కానీ ఇప్పుడే ఓ టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ హెడ్‌లైన్స్‌లో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో విరాట్ వైఫల్యం చెందడంతో ఇటీవలే వార్తల్లో నిలిచా డు. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియన్ మీడియాలో కోహ్లి వస్తున్న స్పేస్ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ వార్తాపత్రికల మొదటి పేజీలో విరాట్ ఫోటోనే కనిపించడం చర్చనీయాంశంగా మారింది. ఇదే కాకుండా టీమ్ ఇండియాలోని మిగిలిన ఆటగాళ్ల కంటే ముందే రావడంతో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు. పెర్త్‌లో నేడు జరిగిన టీమ్ ఇండియా మొదటి ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కోహ్లి కనిపించలేదు. ఈ సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియాలోని పెర్త్ చేరుకుంది. అక్కడ నవంబర్ 22 నుండి మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. వివిధ బ్యాచ్‌లుగా టీమ్ ఇండియా ఇక్కడికి చేరుకుంది. కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ సహా ఐదుగురు ఆటగాళ్లు ఇప్పటికే ఆస్ట్రేలియా చేరుకుని భారత్ ఎ తరఫున ఆడుతున్నారన్నారు. విరాట్ మాత్రం అందరికంటే పెర్త్ కు చేరుకున్నాడు. భారతదేశం నుండి ఇతర ఆటగాళ్ళు కూడా గత 2 రోజుల్లో రెండు వేర్వేరు బ్యాచ్‌లలో ఆస్ట్రేలియా చేరుకున్నారు. వీరిలో కొందరు ఆటగాళ్లు ఈరోజు ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. అయితే టీమిండియా ప్రాక్టీస్ సెషన్ ప్రారంభం నుంచి విరాట్ కోహ్లి కనిపిస్తాడని అంతా అనుకున్నారు. కానీ నెట్స్‌లో యశస్వి జైస్వాల్, ధృవ్ జురెల్, రిషబ్ పంత్ మరియు కెఎల్ రాహుల్ చాలా సేపు బ్యాటింగ్ చేస్తూ కనిపించగా, నవదీప్ సైనీ, ఆకాష్ దీప్, రవీంద్ర జడేజా కూడా జట్టుతో కలిసి నెట్స్‌లో సిద్ధమవుతున్నట్లు కనిపించారు. కానీ విరాట్ కోహ్లి మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీంతో కింగ్ ఫ్యాన్స్ కోహ్లి ఎక్కడ? అని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. రెండో ప్రాక్టీస్ సెషన్‌లోనైనా విరాట్ పాల్గొనాలని పలువురు కోరుతున్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్

## వంగా సందిప్‌రెడ్డితో ప్రభాస్ మూవీ



గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్షయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.

## ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ ప్రాజెక్టులో కాంతర నటుడు



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. రానున్న ఈ ప్రాజెక్ట్ రీసెంట్‌గా లాంఛ్ అవ్వగా.. డిసెంబర్‌లో షూటింగ్ స్టార్ట్ చేయనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌లో మరో స్టార్ నటుడు నటించనున్నట్లు తెలుస్తుంది. కాంతారతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న రిషబ్ శెట్టి ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు రిషబ్‌తో పాటు ప్రశాంత్ నీల్ కజిన్. కన్నడ రోరింగ్ స్టార్ శ్రీ మురళిని కూడా ఈ మూవీకి అనుకుంటున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో నిర్మించబోతుండగా.. జనవరి 09 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. తారక్ ప్రస్తుతం వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. వార్ 2 షూటింగ్ అనంతరం ప్రశాంత్ నీల్ సెట్స్‌లో జాయిన్ అవ్వనున్నాడు. మరోవైపు ప్రశాంత్ నీల్ కూడా సలార్ 2 ప్రాజెక్ట్‌ను రీసెంట్‌గా మొదలుపెట్టాడు.

## బహుబలి-2ని పుష్ప-2 బీట్ చేస్తుందా..?



ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్ఆర్ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



## కంగువా స్పెషల్ షోకు సర్కార్ అనుమతి

దర్శకుడు సిరుత్తై శివ – హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు సూర్య సినిమాకు ఉదయం 9 గంటల ఆటతో పాటు రాత్రి 2 గంటల లోపు మరో ఆటను ప్రదర్శించుకునేలా అనుమతి ఇవ్వడం విశేషం. అయితే, అనుమతి ఇచ్చినప్పటికీ అది ఒక్క రోజుకే పరిమితం చేయడం గమనార్హం. అలాగే ఎర్లీ మార్నింగ్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇదిలా ఉంటే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం 'కంగువా' తొలి ఆట తెల్లవారు జామున 4 గంటలకే ప్రదర్శించనున్నారు. తమిళనాడులో మాత్రం ఇలాంటి అనుమతి లభించలేదు. ఈ ఒక్కరోజు అనుమతి ఇవ్వడానికి కూడా కారణం విజయ్ పెట్టిన పార్టీనే అని తెలుస్తోంది. ప్రభుత్వాలు సరిగా పనిచేయడం లేదని, అందుకే తను పార్టీ పెట్టాల్సి వస్తుందనేలా విజయ్ చేసిన కామెంట్స్‌తో.. ఇకపై సినిమాల విషయంలో, అందులోనూ స్టార్ హీరోల సినిమాల విషయంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించే ప్రయత్నం చేస్తోంది. సూర్య 'కంగువా' సినిమాతో ఆ సడలింపులు మొదలయ్యాయి.

## బ్రేకప్ వల్ల మానసికంగా కుంగిపోయాను..

**- రాశీ ఖన్నా**




దక్షిణాడి సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్లలో రాశీ ఖన్నా ఒకరు. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు స్టార్ డమ్ మాత్రం రాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ ఇండస్ట్రీపై కన్నేసింది. తెలుగులో అనేక చిత్రాల్లో నటించి మెప్పించిన రాశీ ఖన్నా.. ఇప్పుడు హిందీలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తుంది. ప్రస్తుతం ఆమె ది సబర్మతీ రిపోర్ట్ చిత్రంలో నటిస్తుంది. రాశీ ఖన్నా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. అలాగే లవ్ స్టోరీ గురించి చెప్పుకొచ్చింది. వ్యక్తిగతంగా తాను చాలా ఎమోషనల్ పర్సన్ అని.. గతంలో తనకు ఓ లవ్ స్టోరీ ఉండేదని తెలిపింది. కానీ కొన్ని కారణాల వల్ల తన లవ్ బ్రేకప్ అయ్యిందని.. ఆ సమయంలో ఎంతో బాధపడ్డానని చెప్పుకొచ్చింది. బ్రేకప్ కారణంగా కుంగుబాటుకు గురయ్యాను.. ఆ తర్వాత నన్ను నేను మార్చుకున్నాను.. స్ట్రాంగ్ గా నిలబడ్డాను.. కెరీర్ పై దృష్టి పెట్టాను. ఇండస్ట్రీలోకి బయటే నాకు ఎంతో మంది స్నేహితులు ఉన్నారని తెలిపింది. కుటుంబసభ్యులు, స్నేహితులే తనకు అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తుంటారని.. వారే నా బలం అంటూ చెప్పుకొచ్చింది. దక్షిణాది ప్రేక్షకులు తనను ఎంతో ఆదరించారని చెప్పుకొచ్చింది. తెలుగులో రాశీ ఖన్నా మొదటి చిత్రం ఊహలు గుసగుసలాడే.

## మరో మగాడే లేనట్లు.. మా నాన్న కావాలా..?



టెలివిజన్ నటి రూపాలీ గంగూలీ.. సారాభాయ్ వర్సెస్ సారాభాయ్, అనుపమ అనే సీరియల్స్‌తో ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో 'ప్రేమంటే ఇంతే' అనే సినిమాలో కూడా ఒక కీలక పాత్రలో నటించింది. టెలివిజన్ ఇండస్ట్రీలోనే రిచెస్ట్ నటిగా రూపాలీ రికార్డ్ క్రియేట్ చేసింది. 2013లో వ్యాపారవేత్త అయిన అశ్విన్ కె వర్మను వివాహం చేసుకుంది. అయితే అప్పటికే అశ్విన్‌కు పెళ్లి అయ్యి ఒక కుమార్తె కూడా ఉంది. ఆమె పేరే ఇషా. రూపాలీని పెళ్లి చేసుకోవడానికే అశ్విన్.. మొదటి భార్య స్వప్నకు విడాకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అశ్విన్‌కు రూపాలీ జంటకు ఒక బాబు ఉన్నాడు. నిత్యం సోషల్ మీడియాలో ఆమె తన కుటుంబంతో కలిసి దిగిన ఫోటోలను రూపాలీ షేర్ చేస్తూ ఉంటుంది. అయితే రూపాలీ గురించి అశ్విన్ మొదటి భార్య కూతురు అయినా ఇషా ఒక వీడియోలో సంచలన వ్యాఖ్యలు చేసింది. "నా తండ్రిని ఆమె దూరం చేసింది. నా తల్లికి అన్యాయం చేసింది. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకొని నా కుటుంబాన్ని విడగొట్టింది. బలవంతంగా నా తండ్రి చేత విడాకుల పత్రాలపై సంతకం చేసేలా చేసింది. రూపాలీ కోసమే మా నాన్న మలేషియా వదిలి ఇండియాకు వెళ్ళిపోయాడు. మరో మగాడే లేనట్లు.. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకోవడం తప్పు" అంటూ మాట్లాడింది. ఈ వీడియో నెట్టింట పెద్ద దుమారాన్నే రేపింది. ఈ వీడియోపై రూపాలీ కూడా సీరియస్ అయ్యింది. ఇషాపై రూ. 50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తూ లీగల్ నోటీసులు పంపించింది. దీంతో ఇషా ఆ వీడియోను డిలీట్ చేయడమే కాకుండా.. తన ఇన్‌స్టా అకౌంట్‌ను ప్రైవేట్‌లో పెట్టింది. బాలీవుడ్‌లో ఇప్పుడీ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.



## డబ్బింగ్ స్టూడియోలో రష్మికా..

కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ బ్యూటీ డబ్బింగ్ స్టూడియోలో ఉన్న స్టిల్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్స్‌ను షేర్ చేసుకుంది. శ్రీవల్లి పాత్రకు డబ్బింగ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పుడు వినోదం, ఆటలు ముగిశాయి. బిజినెస్ నుంచి దిగిపోవాల్సిన టైం వచ్చేసింది. పుష్ప షూటింగ్ దాదాపు పూర్తయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ హాఫ్ డబ్బింగ్ పూర్తయింది. ప్రస్తుతం సెకండాఫ్ డబ్బింగ్ కొనసాగుతోంది. సినిమా ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌ప్రీరియన్స్ అందించడం పక్కా. వెయిట్ చేయలేక పోతున్నానంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్నా. ఇప్పుడీ స్టిల్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు పుష్ప మూవీ లవర్స్. ఫస్ట్ పార్టుకు సూపర్ హిట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటికే విడుదలైన పాటలు చెబుతున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.